

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 172 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 మంగళవారం 23 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




1959 - 2024
దివంగత షఫీఉల్లా ఖాన్
మాజీ మేనేజింగ్ ఎడిటర్

## పేదల ఇళ్లపై బుల్డోజర్లు

### కాంగ్రెస్‌ను నమ్మినందుకు నిండా మునిగారు బిఆర్ఎస్ అధ్యక్షుడు కెటిఆర్

హైదరాబాద్, సెప్టెంబర్22 (సమయజ్యోతి):



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పేదలు కట్టుకున్న గూళ్లను కూల్చేస్తే వారు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. తాజా కూల్చివేతలపై ఆయన మండిపడ్డారు. జూబ్లీ హిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. కానీ ఆదివారం సెలవురోజునే గాజులరామారంలో పేదల ఇళ్లు కూల్చారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు- వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్త సర్దార్ ఇంటిని ప్రభుత్వం కూల్చివేసింది. ఆయనకు మళ్లీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాది. నిన్న మోదీ హెచ్1 బీ వీసా గురించి మాట్లాడతారని ఆశించాం. దాని గురించి మాట్లాడకుండా జీఎస్టీ పండగ అని చెప్పారు. నిన్నటి వరకు రక్తం తాగి.. ఇప్పుడు పండగ చేసుకో అంటు-న్నారు. జీఎస్టీ పేరు మీద 8 ఏళ్ల పాటు- ప్రజల నుంచి ఎంతో భారం వేశారు. మోదీ గతంలో చెప్పినట్లు- ప్రజలందరికీ రూ.15 లక్షలు ఇస్తే పండగ చేసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు.



## బొగ్గు ఉత్పత్తిని ఆపి నాటి ప్రభుత్వంపై ఒత్తిడి

### తెలంగాణ సాధనలో సింగరేణిది ప్రత్యేక పాత్ర బోనస్ ప్రకటన సందర్భంగా సిఎం వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్22 (సమయజ్యోతి):

తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు ప్రత్యేక పాత్ర పోషించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సింగరేణి కార్మికుల భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ఎప్పటికి గుర్తుంచు కుంటుందని అన్నారు. సింగరేణి కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పింది ప్రభుత్వం. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించింది సర్కార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మూతపడుతుందన్న దశలో సింగరేణిని కాకా వెంకటస్వామి ఆదుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో బొగ్గు ఉత్పత్తి మొత్తని స్తంభింపచేసి అప్పటి ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చినట్లు గుర్తు చేశారు. దేశంలో వెలుగులు విరాజిల్లుతున్నాయంటే.. సింగరేణి కార్మికులు ఉత్పత్తి చేసిన బొగ్గు కారణమని అన్నారు సీఎం రేవంత్. నిరంతరం కష్టపడి రాష్ట్ర ఆదాయంలో, దేశ ఆదాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను సంస్థకు వచ్చిన లాభాల్లో భాగస్వామ్యం చేస్తోందని అన్నారు. ఒకప్పుడు సింగరేణి సంస్థ నష్టాల్లో కూరుకుపోయి మూతపడే దశలో ఉన్నప్పుడు కాకా వెంకటస్వామి కేంద్రంతో మాట్లాడి సంస్థను ఆదుకున్నారని అన్నారు. అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడకుండా లాభాల్లో నడుస్తుందని అన్నారు సీఎం రేవంత్. ఇప్పుడు సంస్థకు వచ్చిన లాభాల్లో కార్మికులకు వాటా ఇస్తూనే.. కార్మికుల భవిష్యత్తు కోసం చర్యలు చేపట్టామని అన్నారు. కార్మికులకు పండగ బోనస్ తో పాటు- భవిష్యత్ పెట్టు-బడుల కోసం కూడా నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా పండగ బోనస్ ఇస్తున్నామని తెలిపారు సీఎం రేవంత్. సింగరేణి సంస్థ కార్పొరేట్ సంస్థలతో పోటీ పడి ఎదగాలని ఆకాంక్షించారు సీఎం రేవంత్.

## సింగరేణి ఓ ఉద్యోగాల గని మీడియా సమావేశంలో భట్టి

హైదరాబాద్, సెప్టెంబర్ 22(సమయజ్యోతి)::



సింగరేణి సంస్థ బొగ్గు గని మాత్రమే కాదని, అది ఒక ఉద్యోగ గని అని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. సింగరేణి సంస్థ రాష్ట్రప్రభుత్వానికి ఆత్మవంటిదని అన్నారు. సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణి సంస్థను జాగ్రత్తగా నడుపుతున్న కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో అన్ని రకాల ఉద్యోగులు కలిసి 71 వేల మంది ఉన్నారని, రాష్ట్రప్రభుత్వం, సింగరేణి సంస్థ కలిసి గొప్ప నిర్ణయం తీసుకున్నాయని అన్నారు. సింగరేణి లాభాల్లో కొంత మొత్తాన్ని ఉద్యోగులకు పంపిణీ చేయాలని నిర్ణయించామని, గత పదేళ్లుగా సింగరేణి సంస్థ కొత్త బ్లాక్ లకు వేలంలో పాల్గొనలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి లాభాల్లో 34 శాతాన్ని కార్మికులకు పంచాలని నిర్ణయం తీసుకున్నామని, ఒక్కో కార్మికుడికి బోనస్ రూ. 1,95,610 పంపిణీ జరుగుతుందని అన్నారు.

## దమ్ముంటే బిల్డర్లు...నాయకులు ఆక్రమణలు కూల్చండి

### పేదల ఇల్లను కూల్చి వారిని రోడ్డున పడేస్తారా ఇందిరమమ రాజ్యం అంటూ పేదల గూడును కూలుస్తారా పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త గాజుల రామారంలో పర్యటించి బాధితులను పరామర్శించిన ఈటెల

మేడ్చల్, సెప్టెంబర్ 22 (సమయజ్యోతి):




హైడ్రా అధికారులకు దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళ్లు కూల్చారని ధ్వజమెత్తారు. గాజుల రామారంలో బ్రోకర్లు ఉంటే అరెస్ట్ చేయండి.. డబ్బులు రికవరీ చేయండి... కానీ పేదల జీవితాలతో ఆడుకోవద్దని కోరారు. పేదల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతాపం చూపొద్దని హితవు పలికారు. సోమవారం ఈటెల కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు-, నీళ్ల అందించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడమేనా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నా రూ. 2500, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ పేదల గూడును మాత్రం చెదరగొడుతున్నారని మండిపడ్డారు. పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి మీదనో కోపంతోని పేదల ఇళ్లను కూల్చవద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను హైడ్రా కూలగొట్టింది. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటు-న్నారని చెప్పుకొచ్చారు.

## స్వదేశీ ఉత్పత్తులను వాడండి

### దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం ప్రజలకు మోడీ బహిరంగ లేఖ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22(సమయజ్యోతి):



నవరాత్రి మొదటి రోజైన సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు బహిరంగ లేఖను రాశారు. ఈ లేఖలో ఆయన దేశ ప్రజలందరికీ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని సూచించారు. దుకాణదారులు అందరూ 'భారతదేశంలో తయారు చేసిన' ఉత్పత్తులను విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. 'మనం గర్వంగా చెప్పుకుందాం - మనం కొనేది స్వదేశీ, మనం అమ్మేది స్వదేశీ' అని ప్రధాని బహిరంగ లేఖలో పేర్కొన్నారు. దేశంలో నూతన ఏ÷ు సంస్కరణలు అమలులోకి రావడంతో తగ్గిన ఏ÷ు రేట్లు- 375 వస్తువులపై వర్తిస్తాయని పేర్కొన్నారు. ఆటోమొబైల్స్ నుంచి రోజువారీ వినియోగ వస్తువుల వరకు ఈ జీఎస్టీ తగ్గింపు జరిగిందని తెలిపారు. జాతినుద్దేశించి ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ఆదాయపు పన్ను సంస్కరణలతో పాటు-, నేటి నుంచి అమల్లోకి వచ్చే జీఎస్టీ రేటు- సవరణలతో భారతీయులు ... 2.5 లక్షల కోట్లు- ఆదా అవుతుందన్నారు. ప్రధాని దీనిని 'బచత్ ఉత్సవ్' గా అభివర్ణించారు. తగ్గిన జీఎస్టీ రేట్లు- పేదలకు, మధ్యతరగతికి గొప్ప ఉపశమనం కలిగిస్తాయని చెప్పారు. ఈ సంస్కరణలతో యువత, రైతులు, మహిళలు, దుకాణదారులు, వ్యాపారులు, వ్యవస్థాపకులు అందరూ గొప్ప ప్రయోజనం పొందుతారని అన్నారు. పండుగ సీజన్‌లో జీఎస్టీ తగ్గింపు అనేది ప్రజలకు మరింత ఆదా అవుతుందన్నారు. కొత్త జీఎస్టీ విధానం మధ్యతరహా, చిన్న వ్యాపారాలపై చూపే సానుకూల ప్రభావాన్ని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. ఇది పోటీ-తత్వాన్ని, ఆర్థిక వ్యవస్థను పెంచుతుందని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో స్నాక్స్, కాఫీ, నెయ్యి, పనీర్, వెన్న, కెచప్, జామ్, డ్రై ఫ్రూట్స్, ఐస్ క్రీం వంటి రోజువారీ వినియోగ వస్తువులపై రేట్లు- తగ్గుతాయి.

## సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఛత్తీస్‌ఘడ్ సుముఖత

### నీటమునిగే భూమికి పరిహారం చెల్లింపునకు ఉత్తమ్ అంగీకారం

రాయ్‌పూర్, సెప్టెంబర్ 22(సమయజ్యోతి):

తెలంగాణ రాష్ట్రంలోని సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు ఎన్‌ఓసీ ఇచ్చేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ముందుకు వచ్చింది. రాయ్‌పూర్‌లో సీఎం విష్ణు దేవ్ సాయిని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కలిశారు. నీట మునిగే భూభాగం పరిహారం భరించేందుకు తెలంగాణ అంగీకారం తెలిపింది.



## మనవాళ్లకు ఆటంకంగా మారిన అమెరికా విధానాలు

### కేంద్రం రిమ్మకె నీరెత్తినట్లుగా ఉంది - పొన్నం

సిద్దిపేట, సెప్టెంబర్22(సమయజ్యోతి):

హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కుటు-ంబ సమేతంగా అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ, సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు.



# బాసరలో ఘనంగా శరన్నవరాత్రి

## -వేడుకగా ఉత్సవాలు ప్రారంభం -చిన్నారుల అక్షరాభ్యాసాలకు రద్దీ

**నిర్మల్,సెప్టెంబర్22(సమయజ్యోతి):**

ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవరాత్రులు సోమవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. తొలిరోజు అమ్మవారు శైలపుత్రిగా దర్శనమిచ్చారు. చదువులతల్లి సరస్వతి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా అక్షరాభ్యాసాలు కూడా జోరుగా సాగాయి. ఈ సందర్భంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అటు రైల్వే స్టేషన్‌లో భక్తుల సందడి కనిపించింది. బాసర సరస్వతీ అమ్మవారిని మూల నక్షత్రంలో దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ నక్షత్రం నవరాత్రుల్లో రావడం విశేషం. ఇందు కోసం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు తమ చిన్నారులకు పెద్ద సంఖ్యలో అక్షరశ్రీకారాలు జరిపించనున్నారు. ఇకపోతే దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలతో మండపాలు, ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. జిల్లావ్యాప్తంగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన పూజలు చేస్తారు.

# నగరంలో మరోమారు కుంభవృష్టి

## -భారీ వర్షంతో తల్లడిల్లిన రాజధాని-భారీ వర్షంతో రోడ్లపైనిలిచిన వాననీరు

## -పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు

**హైదరాబాద్,సెప్టెంబర్ 22 (సమయజ్యోతి):**

రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుముకున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడిక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు– అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతోపాటు– జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చిబౌలి, హై–టె–క్ సిటీ–, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాం నగర్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు– పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్–రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు– హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న మయన్మార్–దక్షిణ బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లోనున్న తమిళనాడును ఆనుకొని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వరకు సముద్రమట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళశారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.

# నేడు మేడారం సందర్శనకు సిఎం రాక

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

**ములుగు,సెప్టెంబర్22(సమయజ్యోతి):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మేడారం సందర్శించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షబరిష్ లతో కలిసి దర్శించుకున్నారు. మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో పర్యాటక పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ– చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ డిఒ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఇఒ వీరస్వామి, ఎ పి ఓ వసంత రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. సిఎం రేవంత్ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు– చేస్తున్నారు. మేడారం మహాజాతరకు సంబంధించిన పనులకు శంకుస్థాపన, గద్దెల మార్పుపై ఫైనల్ డిజైన్ విడుదల వంటి కీలక కార్యక్రమాలు ఈ సందర్శనలో భాగంగా ఉన్నాయి. మంత్రి సీతక్క ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటు–పాట్లు– లేకుండా చూడాలని, ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేలా భద్రత, రవాణా, ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకోనున్నారు. ఆయన తొలుత సమ్మక్క–సారలమ్మ తల్లులను దర్శించుకుని, ఆ తర్వాత మేడారం



మహాజాతరకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అదే సమయంలో, గద్దెల మార్పుకు సంబంధించిన ఫైనల్ డిజైన్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమం మేడారం జాతరకు కొత్త ఒరవడిని అందించ నుంది. మేడారం జాతర తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుంది. సీఎం పర్యటన ఈ ప్రాంతంలో అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ సంరక్షణకు ఊతమిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలు రాష్ట్రంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్శన రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మేడారం జాతర భక్తులకు కీలకంగా మారనుంది.

# దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్తత

## అడ్డుకోబోయిన పోలీసులపై కార్మికుల దాడి

**సూర్యాపేట,సెప్టెంబర్ 22(సమయజ్యోతి):**

జిల్లాలోని పాలకీడు మండలం దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్రిక్తత చోటు– చేసుకుంది. ఫ్యాక్టరీపై, అడ్డుకోబోయిన పోలీసులపై బిహార్ కూలీలు దాడి చేశారు. ఇటీవల కంపెనీలో ఓ బిహార్ కార్మికుడు ప్రమాదవశాత్తూ మరణించాడు. దీంతో అతడి కుటుంబాన్ని ఆదుకోవాలని.. పరిహారం చెల్లించాలని ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని తోటి కార్మికులు కోరారు. అయితే కార్మికుల విన్నపాన్ని యాజమాన్యం పట్టించుకోలేదు. ఈ విషయంపై పలుమార్లు ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని కలిసి వినతి చేశారు కూలీలు. అయినప్పటికీ వారు పట్టించుకోకపోవడంతో బిహార్ కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం ఫ్యాక్టరీ వద్దకు చేరుకుని ఫ్యాక్టరీపై దాడి చేశారు.. అంతేకాకుండా పరిశ్రమలోని అధికారులపైనా దాడికి పాల్పడ్డారు. ఫ్యాక్టరీ ఆఫీసు అద్దాలు ధ్వంసం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో విషయం తెలిసిన పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. దాడికి పాల్పడుతున్న బిహార్ కూలీలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులతో కార్మికులు వాగ్వాదానికి దిగారు. చివరకు పోలీసులపై కూడా కార్మికులు దాడి చేశారు. పోలీసు వాహనంపై రాళ్లు రువ్వి.. వాహనం ధ్వంసం చేశారు. ఈ క్రమంలో ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ట్రిపుల్ ఆర్‌పై స్పష్టత ఇవ్వండి

## లేకుంటు ప్రతిఘటన తప్పదు: సిపిఎం

**హైదరాబాద్,సెప్టెంబర్ 22 (సమయజ్యోతి):**

రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పు, నిర్వాసితులకు పరిహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదలచేశారు. రైతులతో మాట్లాడకుండా, గ్రామసభలు నిర్వహించకుండా, భూసేకరణలో స్పష్టతలేకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రయత్నిస్తే రైతుల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. 8 జిల్లాలు, 33 మండలాలు, 163 గ్రామాల పరిధిలో ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ కోసం 100 మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మించాలని హెచ్ఎండీఏ మొదట నోటిఫికేషన్ ఇచ్చిందని, దాన్ని మార్చి రెండోసారి, మళ్లీ మూడోసారి అలైన్‌మెంట్‌ను విడుదల చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నట్టు– జాన్‌వెస్లీ తెలిపారు.

# బంగారం ధరలు మరింత ప్రియం

## వరుసగా పెరుగుతున్న ధరలతో బెంబేలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్22(సమయజ్యోతి):**

బంగారు ధరలు మాత్రం పైపైకి వెళ్లిపోతున్నాయి. ధరలు తగ్గితే కొందామనుకుంటున్న గోల్డ్ ప్రియులకు రోజురోజుకు ధరలు షాకిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో ధరలు దూసుకుపోతున్నాయి. దీంతో పసిడి ప్రియులకు బంగారం కొనడం కలగానే మారిపోయేలా ఉంది. సోమవారం తులం గోల్డ్ ధరపై రూ.430 పెరిగింది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరిగింది. దీంతో బంగారం ప్రియులు వామ్మో.. అంటూ గుండె మీద చేయి వేసుకుంటున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.430 పెరగడంతో రూ.1, 12, 580 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.400 పెరగడంతో రూ.1, 03, 200 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.330 పెరగడంతో రూ.84,440 దగ్గర అమ్ముడవుతుంది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరగడంతో రికార్డ్ స్థాయిలో రూ. 1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక చెన్నైలో రూ. 1,48,000 అమ్ముడవుతుండగా.. ముంబై, ఢిల్లీ, బెంగళూరులో మాత్రం రూ.1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# తెలంగాణ సాధనలో సింగరేణిది ప్రత్యేక పాత్ర

## బొగ్గు ఉత్పత్తిని ఆపి నాటి ప్రభుత్వంపై ఒత్తిడి

## బోనస్ ప్రకటన సందర్భంగా సిఎం వెల్లడి

**హైదరాబాద్,సెప్టెంబర్22(సమయజ్యోతి):**

తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు ప్రత్యేక పాత్ర పోషించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సింగరేణి కార్మికుల భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ఎప్పటికి గుర్తుంచు కుంటుందని అన్నారు. సింగరేణి కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పింది ప్రభుత్వం. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించింది సర్కార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మూతపడుతుందన్న దశలో సింగరేణిని కాకా వెంకటస్వామి ఆదుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో బొగ్గు ఉత్పత్తి మొత్తని స్తంభింపచేసి అప్పటి ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చినట్లు గుర్తు చేశారు. దేశంలో వెలుగులు విరాజిల్లుతున్నాయంటే.. సింగరేణి కార్మికులు ఉత్పత్తి చేసిన బొగ్గు కారణమని అన్నారు సీఎం రేవంత్. నిరంతరం కష్టపడి రాష్ట్ర ఆదాయంలో, దేశ ఆదాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను సంస్థకు వచ్చిన లాభాల్లో భాగస్వామ్యం చేస్తోందని అన్నారు. ఒకప్పుడు సింగరేణి సంస్థ నష్టాల్లో కూరుకుపోయి మూతపడే దశలో ఉన్నప్పుడు కాకా వెంకటస్వామి కేంద్రంతో మాట్లాడి సంస్థను ఆదుకున్నారని అన్నారు. అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడకుండా లాభాల్లో నడుస్తుందని అన్నారు సీఎం రేవంత్.ఇప్పుడు సంస్థకు వచ్చిన లాభాల్లో కార్మికులకు వాటా ఇస్తూనే.. కార్మికుల భవిష్యత్తు కోసం చర్యలు చేపట్టామని అన్నారు. కార్మికులకు పండగ బోనస్ తో పాటు– భవిష్యత్ పెట్టు–బడుల కోసం కూడా నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా పండగ బోనస్ ఇస్తున్నామని తెలిపారు సీఎం రేవంత్. సింగరేణి సంస్థ కార్పొరేట్ సంస్థలతో పోటీ పడి ఎదగాలని ఆకాంక్షించారు సీఎం రేవంత్.

# కొబ్బరి బోండాల లారీ బోల్తా

**సూర్యాపేట,సెప్టెంబర్ 22(సమయజ్యోతి):**

సూర్యాపేటమండలం రాయన్నగూడ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారుజామున నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు కొబ్బరిబోండాల లోడుతో వెళ్తున్న లారీ జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో రోడ్డుపై కొబ్బరిబోండాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. విషయం తెలుసుకున్న స్థానికులు, చుట్టు–పక్కల గ్రామాల ప్రజలు కొబ్బరి బోండాల కోసం ఎగబడ్డారు. బస్తాలు, సంచుల్లో అందినకాడికి ఎత్తుకెళ్లారు. అటు–గా రోడ్డుపై కార్లలో వెళ్తున్న వారు కూడా కొబ్బరికాయలు తీసుకెళ్లారు. దీంతో సుమారు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని లారీ డ్రైవర్ వెల్లడించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో లారీని తీసి రోడ్డు క్లియర్ చేశారు.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు మరో ముగ్గురు సభ్యులు

**హైదరాబాద్,సెప్టెంబర్ 22(సమయజ్యోతి):**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు కొత్తగా మరో ముగ్గురు సభ్యులు నియమితులయ్యారు. సి.చంద్రకాంత్ రెడ్డి, ఐపీఎస్ అధికారి విశ్వప్రసాద్, ప్రొఫెసర్ ఎల్.బి లక్ష్మీకాంత్ రాథోడ్‌లను టీజీపీఎస్సీ నూతన సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరి నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపినట్లు– సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 22.

జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా



చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలం దించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## స్వస్త్ నారీ సశక్తి వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారిణి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం కిసాన్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం స్వస్త్ నారీ స్వశక్తి కుటుంబ అభియాన్ వైద్య శిబిరాన్ని. సందర్శించారు. మహిళలు, చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఆరోగ్యంపై శ్రద్ధ, సకాలంలో వైద్య సాయం ఎంతో అవసరమన్నారు. అందుబాటులో ఉన్న మందులు, చేసిన వైద్య పరీక్షల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని సూచించారు. దీనికి ముందు డీఎస్ వో నాగరాజు వైద్య సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డా.స్రవంతి, యశ్వంత్, బానుప్రియ, మధు, నవీన్, మేరమ్మ, ల్యాబ్ టెక్నిషియన్ వీరయ్య గౌడ్, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





## మునిసిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఐ ధర్నా

సమయజ్యోతి న్యూస్ ప్రతి నిధి అమరచింత వనపర్తి జిల్లా.

మరుగుదొడ్ల నిర్వహణ పై మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంసిపిఐ ఆధ్వర్యంలో కమీషనర్ కు వినతి పత్రం అందించిన నాయకులు.అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ మహిళా విభాగం ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కార్యదర్శి గీతమ్మ సిపిఐ ఏ రవీందర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీకృష్ణ నగర్ తహసీల్దార్ కార్యాలయం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఉన్న మరుగుదొడ్ల అస్తవ్యస్త నిర్వహణపై మున్సిపల్ అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్ గ్రౌండ్లోని నీటి ట్యాంకును ప్రతినెల శుభ్రం చేయాలని పట్టణంలోని అన్ని వార్డులో దోమల నివారణకు పాగింగ్ చేయాలని డిమాండ్ చేశారు. పబ్లిక్ టాయిలెట్లను శుభ్రం చేసి వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ సమస్యల పరిష్కారం దిశగా కమిషనర్ కృషి చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ యూసుఫ్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏ. భాస్కర్, బాలస్వామి, శ్యాంసుందర్, రఘు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి కుతుబ్ తో పాటు పలువురు సిపిఐ నాయకులు మహిళలు పాల్గొన్నారు.



## ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించిన సొసైటీ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి

టైలర్గా పనిచేస్తూ జీవితం కొనసాగిస్తున్న పట్టణానికి చెందిన హనుమండ్ల శ్రీనివాస్ కు పక్షవాతం రావడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బంది పడుతున్న విషయం ప్రజలు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ కి తెలపడంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్, జిల్లా అధ్యక్షుడు నందిపట రాజ్ కుమార్ లు మాట్లాడుతూ పక్షవాతం వచ్చి కుటుంబం బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని మా సొసైటీ సభ్యులు అందరు కలిసి ఏదో రూపంలో సహాయం చేయాలని అనుకుని పలువురి దృష్టికి తీసుకెళ్లడంతో మాయా ఫౌండేషన్ వారు ముందుకొచ్చి 25కేజీ బియ్యంతో పాటు నెలరోజుల నిత్యవసరకులు అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు జావిద్ పాషా, చిలువేరి రాజు, నాగరాజు, శేఖర్, అరుణ్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.




## భూసేకరణ ప్రక్రియను నెలాఖరు లోపు పూర్తి చేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, సెప్టెంబర్ 22 :

జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బిఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు.దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు.భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని అన్నారు.జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, డీఎఫ్ఓ వికాస్ మీనా, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, ప్రగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.







## తీవ్ర వర్షాల హెచ్చరిక - వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని: కలెక్టర్ సూచన

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 22.



జిల్లాలో వచ్చే మూడు రోజులు విస్తృతంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ నిర్మల్ అభిలాష అభినవ ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు.పౌరులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు వెళ్లరాదని ఆమె సూచించారు. నీటిమట్టం పెరగవచ్చని, పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు లేదా నదులను దాటేందుకు ప్రయత్నించవద్దని కఠినంగా హెచ్చరించారు.తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు తీసుకుని, వర్షపు నీటి నిల్వల వల్ల కలిగే ప్రమాదాలను నివారించుకోవాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తమ ప్రాంత తహసీల్దార్, ఎంఆర్ఓ లేదా ఎంపీడీఓలను సంప్రదించవచ్చు. జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 9100577132 ను సంప్రదించి తక్షణ సహాయం పొందవచ్చు.జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, వర్షాల కారణంగా తలెత్తే ఏవైనా అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాలయంలో సోమవారము వేద పండితులు హరీష్ శర్మ పంతులు నేతృత్వంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత దేవత మూర్తిని ప్రతిష్టించి, శ్రీ బాలా త్రిపుర సుందరి విశేష అలంకరణతో, విశేష పూజలను నిర్వహించారు భక్తులకు తీర్థప్రసాద్ వితరణ చేశారు. దీనికి ముందుగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు తడుక బాలకిషన్, పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో దేవత మూర్తిని ఊరేగింపుగా ఆలయానికి తరలించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు గౌడ కృష్ణారి, దొంత బాలరాజు, ఎనగందుల దశరథము, శ్రీరామ్ మనోహర్, గూడూరు భరత్, ఎనగందుల శంకర్, బిట్ల దేవానందం, గౌడ మల్లేశం, సహదేవ్, తడుక ప్రభాకర్, తాటిపాముల లక్ష్మీనారాయణ, బండారి శ్రీకాంత్, గౌడ అరుణ్, బిట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గా నవరాత్రులు ప్రారంభం

సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 22 బజార్ హత్నూర్

బజార్ హత్నూర్ మండల కేంద్రం తో పాటు గిర్నూర్ పిప్పిరి, దేగామా దుర్గా నవరాత్రులు ప్రారంభం అయినవి భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు పూజలు దుర్గా దేవి దీక్షలు ఉపవాసాలు చేయడం దేవి కృప ప్రజలందరి ఉండాలని భక్తుల కోరుతున్నారు



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# తెలంగాణ పూల జాతర !

తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ వేడుకులు ప్రారంభం అయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలతో చెరువులన్నీ నిండి కళకళలాడుతున్నాయి. పచ్చటి పంటపొలాలతో అలరారుతున్నాయి. అలాగే తంగేడు, గునుగు, గడ్డిపూలు విరివిగా దొరకవడంతో బతుకమ్మ సంబరాలు ఊరూవాడా ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ప్రోత్సాహకం ఇస్తోంది. 9 రోజుల పాటు ఇక తెలంగాణ పల్లెల్లో సందడి కానరానుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని వేనోళ్ళ చాటి చెప్పే పండుగ 'బతుకమ్మ'. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పువ్వులనే పూజించే సంస్కృతి ఒక తెలంగాణలోనే కనబడుతుంది. ముఖ్యం గా స్త్రీలకు అత్యంత ఇష్టమైన పండుగ గా ప్రసిద్ధికెక్కింది. తెలంగాణ అస్తిత్వాన్ని చాటిచెప్పే పండుగ మాత్రమే కాదు, స్త్రీల ఔన్నత్యాన్ని ప్రపంచానికి జోరుగా చాటి చెప్పే పండుగ. ఆడపడుచు లందరికీ అత్యంత విశిష్టమైన పండుగ ఇది. బతుకమ్మ పండుగ పూల జాతరను తలపిస్తుంది. ఈ పండుగ ప్రతి ఏటా సెప్టెంబర్ /అక్టోబర్ నెలల్లో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి మొదలవుతుంది. దీనిని 9 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. ఈ బతుకమ్మను గౌరీ పండుగ అని కూడా అంటారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై, సద్దుల బతుకమ్మ వరకు రోజుకో తీరుగా ఆడి పాడే పండుగ. ఆ అనంతరమే దసరా పండుగ వైభవంగా జరుపుకుంటారు. మహాలయ అమావాస్యతో ప్రారంభమై, దుర్గాష్టమితో ముగింపు అవుతుంది. బతుకమ్మ పండుగ వస్తుంది అంటే? ఆడబిడ్డల హృదయాలు ఉప్పొంగుతాయి. అన్నా చెల్లెల అనుబంధాలు, తల్లి బిడ్డల ప్రేమానుబంధాలు వెల్లివిరుస్తాయి. ఈ పూల పండుగ కోసం ఎదురు చూస్తూ.. అత్తగారింట్లో ఉన్న ఆడపిల్లలు మెట్టినిల్లు నుండి పుట్టినిల్లుకు అంటే సొంత ఊర్లకి రావడం అనవాయితీగా, సాంప్రదాయ బద్ధంగా మనం చూస్తూ ఉంటాము. బతుకమ్మకు సంబంధించి ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన కథలు మనకు దొరుకుతాయి. తెలంగాణ నేల పై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపు కుంటున్నారు.ఈ పండుగ సంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో చారిత్రక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఒకప్పుడు నవాబులు, భూస్వాములు, పెత్తందార్లతనంతో, బూర్జువా విధానాలతో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి ఆకృత్యాలకు నలిగిపోయిన వారు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వారిని తలుచుకుని తోటి మహిళలు పూజించే వారు. అట్లా వారి ప్రతీకగా పూలను పేర్చి బతుకమ్మ? బతుకమ్మ?.అంటూ జీవిస్తూ ఉండాలని పాడేవారు. ఇట్లా మొదలైందని కొందరంటారు. అయితే చారిత్రక కథనం పరిశీలిస్తే, చోళ రాజుల కాలంలో వేములవాడ నుండి శివలింగాన్ని పార్వతి నుండి వేరు చేసి తంజావూరు (తమిళనాడు)కు తరలించడం జరిగిందని, దానితో తెలంగాణ ప్రజల మనసు కలచివేసిందని, బృహదమ్మ (పార్వతి) నుంచి శివలింగాన్ని వేరు చేసినందుకుగాను తమ దుఃఖాన్ని ఆనాటి చోళ రాజులకు తెలియజేస్తూ మేరు పర్వతములా పూలను పేర్చి బతుకమ్మను ఆడటం జరిగిందని, అట్లా ఆడపడుచులు అందరూ తమ భావనలను పాటల రూపంలో ఆడిపాడుతూ బతుకమ్మను కొలుస్తూ ఉండేవారని, 'బృహదమ్మ' పేరే చివరకు బతుకమ్మగా ఆవిర్భవిం చిందని, సుమారు వెయ్యి సంవత్సరాల నుండి ఈ బతుకమ్మ పండుగ చేసుకోవడం సాంప్రదాయబద్ధంగా వస్తూ ఉందని అనేక చారిత్రక ఆధారాలు తెలియజేస్తున్నాయి. ఈ సందర్భంగా గౌరమ్మను పసుపుతో తయారు చేసి, పూలతో బతుకమ్మను పేర్చి, చివరకు., మధ్యలో గౌరమ్మను పెట్టడం జరుగుతుంది. శివుడులేని పార్వతి గురించి పాటలాగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటారని ప్రతీతి. ఇంకొక పౌరాణిక కథ కూడా ప్రచారంలో కలదు. ఆనాటి చోళరాజు ధర్మాంగదునికి సంతానం ఉండదు. అనేక నోములు, వ్రతాలు చేసిన తర్వాత ఆయన భార్యకు నూరుగురు పుత్రులు పుడతారు. అయితే, కాలం కలిసి రాక వారంతా యుద్ధాలలో ప్రాణాలు కోల్పోతారు. ఆ రాజదంపతులు తీరని దుఃఖంతో లక్ష్మి దేవిని ఆరాధిస్తారు. ఆ దేవతనే తమ కడుపున పుట్టమని వేడుకుంటారు. అందుకు కరుణించిన లక్ష్మీదేవి వారికి కుమార్తెగా పుడుతుంది. మునులంతా వచ్చి ఆమెను?. 'నిండు నూరేళ్లు బతుకమ్మా' అని దీవిస్తారు. అలా లక్ష్మీదేవే 'బతుకమ్మ' గా పిలువబడుతుందని చెబుతారు. ఇలా ఉండగా, మహావిష్ణువు మరో చోట చక్రాంకుడనే రాజుగా జన్మిస్తాడు. అతనే లక్ష్మి స్వరూపులైన బతుకమ్మను పెళ్లి చేసుకుంటాడు. నాటి నుండి దేశ ప్రజలంతా లక్ష్మీదేవి అవతారంగా బతుకమ్మను పూలతో అలంకరించి పండుగ జరుపుకోవడం వస్తుందని అంటారు. అలాగే బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి మరొక జానపద కథ కూడా ప్రచారంలో ఉంది. ఓ రైతుకు ఏడో సంతానంగా ఆడపిల్ల పుడుతుంది. అంతకు ముందు పుట్టిన ఆరుగురు ఆడపిల్లలు ఏవో కారణాలతో చనిపోతారు. దానితో ఈమెను బతికిన అమ్మగా భావిస్తారు. అమ్మ నాన్నలే కాదు, ఊరువాడ జనులందరు అప్పటి నుంచి 'బతుకమ్మ' అని పిలుస్తారు. ఆమెతోడ ఒక్కడే అన్న. అతనికి చెల్లెలు అంటే పంచప్రాణాలు. బతుకమ్మకు పెళ్లి కాగానే అత్తగారింటికి పంపుతారు. భర్త ఆమెను బాగా చూసుకుంటాడు. అయితే పుట్టింటికి వచ్చిన సమయంలో వదిన, బతుకమ్మపట్ల అన్న చూపించే ప్రేమని ఒకరు భరించలేక పోతారు. అసూయ పడతది. చివరకు బతుకమ్మను చంపడానికే ప్రయత్నిస్తుంది. అన్న ఊరు వెళ్లిన సమయం చూసుకొని, బతుకమ్మతో వదిన కలిసి చెరువు వద్దకు వెళతారు. అవకాశం కోసం ఎదురు చూసే వదిన, బతుకమ్మను గొంతు పిసికి చంపేస్తుంది. అక్కడే గొయ్యి తీసి పాతి పెడుతుంది. కానీ, అదే రోజు రాత్రి బతుకమ్మ తన అన్నకు కలలో వచ్చి విషయమంతా చెబుతుంది. చెరువు కట్టపై తాను తంగేడు చెట్టుగా పుట్టానని, వెంటనే వచ్చి తీసుకెళ్ళమని ప్రాధేయ పడుతుంది. అన్న వెళ్లి చూడగా అక్కడ తంగేడు చెట్టు బతుకమ్మ రూపంలో దర్శనమిస్తుంది. ఇతర పూలతో కలిపి తంగేడు పూలు జోడించి, బతుకమ్మను పేర్చి నీటిలో నిమజ్జనం చేయమని కోరుతుంది. ఇక అప్పటి నుంచి బతుకమ్మను పూజించే ఆచారం ఏర్పడిందని అనేక మంది విశ్వాసం. ఇట్లా ఇంకా బతుకమ్మ పుట్టుక గురించిన అనేక రకాల కథలు ప్రచారంలో ఉన్నాయి. బతుకమ్మ పండుగ ఎంగిలి పువ్వు బతుకమ్మతో ప్రారంభమవుతుంది. . బతుకమ్మను పేర్చిన తర్వాత చివరకు మధ్యలో పసుపుతో గౌరమ్మను తయారుచేసి ఆ బతుకమ్మను దేవుని వద్ద పెడతారు. ఆ బతుకమ్మకు పూజలు చేసి. ధూప దీప నైవేద్యాలు సమర్పించి బయటకు తీసే ముందు ఆ ఇంటి ఆడపడుచు బతుకమ్మను తలమీదగానీ, చేతులతో పట్టుకొని ఇంటి ముందు నిలబడ్డప్పుడు కొబ్బరికాయ కొట్టి, కాళ్లకు నీలారా పోసి డప్పు చప్పుళ్ళతో సమీపంలో ఉన్న దేవాలయం ప్రాంగణంలో గాని, వెడల్పుగా ఉండే చావిడి వద్దకు గాని సమూహంగా వెళ్తారు. అట్లా చేరుకున్న మహిళలు రంగురంగుల బతుకమ్మలను ఒక చోట పెట్టి తిరొక్క పాటలతో బతుకమ్మ చుట్టూ వలయాకారంగా తిరుగుతూ పాటలు పాడుకుంటూ ఆడుతారు. బతుకమ్మ పండుగ రోజుల్లో పాడే పాటల్లో గ్రామీణ జీవనం ఉట్టి పడుతుంది. ప్రజల జీవ భాష దర్శన మిస్తుంది. ఈ పాటలన్నీ తెలంగాణ సంస్కృతిని, విశిష్టతను చాటిచెబుతాయి. అసలు బతుకమ్మ అంటేనే ఓ రంగుల కల. పూల పండుగ. ఆడపడుచుల జానపద పాటలు, కోలాటం పాటలు, ఉయ్యాల పాటలు ఇలా ప్రతి ఒక్కటి సాంస్కృతిక వైభవాన్ని తరతరాలకు తెలియజేస్తాయి. పట్టు పీతాంబరాలు, పట్టుపరికిణీలు ధరించి, ఆడబిడ్డలు అందరూ అంగరంగ వైభవంగా ఎనిమిది రోజుల పాటు ఘనంగా ఆడుతారు. ఇది ఒక మురిపాల పండుగ. తమ కష్టాలను సుఖాలనూ పాటల రూపంలో వ్యక్తం చేయడం వల్ల తమ తమ హృదయాంతరాలలో దాక్కున్న బరువు తగ్గడమే కాకుండా, అమితానందం కలిగే అవకాశాలు మెండుగా కనిపిస్తాయి. గ్రామీసౌందర్యాన్ని, కుటుంబ అనుబంధాన్ని తెలుపుతూ అనేక పాటలు తెలంగాణ ప్రాంత విశిష్టతను, సుఖదుఃఖాలను ఆడబిడ్డల ఆర్తిని వల పోస్తాయి. ప్రతి పాటలో ప్రజల సాంప్రదాయాలకు సంబంధించి ఓ నేపథ్యం కనిపిస్తుంది. అన్నాచెల్లెళ్ల ప్రేమను ఒలకబోస్తూ ఉంది. కుటుంబ సభ్యుల ఆనందాన్ని, ప్రేమలను నడిపిస్తుంది. చిన్ననాటి స్నేహితులంతా బతుకమ్మ మాట ముచ్చట్లతో గడుపుతారు. ఆ తొమ్మిది రోజులు ఊరువాడ లన్నీ పువ్వులతో పులకించి, పాటలతో పలకరించి, ప్రకృతి అంతా ఊర్లకు వచ్చినంత సంబురం కనిపిస్తుంది.

# పలచబడి పోతున్న మానవ సంబంధాలు

సమయజ్యోతి తెలుగు దినపత్రిక ప్రత్యేకం




హద్దులు గీస్తున్న హోదా , డబ్బులు, అహం ,ఈర్ష్య.గత ముప్పై ఏళ్లుగా కుటుంబ సంబంధాలు మానవ సంబంధాలు లో వస్తున్న మార్పులను చాలా దగ్గరగా చూస్తూ వచ్చాము .

పెద్దగా ఆస్తులు..చెప్పుకోదగ్గ ఆదాయ వనరులు.. సమాజంలో హోదా.. సౌకర్యాలు సౌఖ్యాలు పెద్దగా లేని రోజుల్లోనే మనుషుల మధ్య ఆప్యాయత అనుబంధాలు చక్కగా (చిక్కగా )వుండేవి.. ఒకరికి ఒకరు చేదోడుగా.. నిజాయితీగా అరమరికలు లేని సంబంధాలు కొనసాగించారు..

వున్నంతలో తృప్తిగా వున్నారు.. కష్టానికి సుఖానికి ఒకరికొకరు కలుసుకోవడం.. అందరం దగ్గర వాళ్ళం అనే అనుభూతి పుష్కలంగా వుండేది..కుటుంబంలో ఎవరి పిల్లలు అయినా ఏదైనా సాధిస్తే అది కుటుంబం మొత్తం ఉమ్మడిగా సంతోషం వ్యక్తం చేసేవారు..

మా మనవడు లేదా మనవరాలు..అని తాతలు.. మా మేనకోడలు లేదా మేనల్లుడు అని అమ్మమ్మ ఇంటివారు నానమ్మ ఇంటి వారు అందరూ గర్వంగా చెప్పుకునే వారు..కానీ ఎప్పుడైతే 1983-84 నుంచి కార్పొరేట్ కాలేజ్ సంస్కృతి పెరగడం మొదలైందో.. ఎప్పుడైతే ఒక్కొక్కరు పిల్లలను చదివించడానికి %జూతీఅశీతీఙఎ% ఇవ్వడం మొదలైందో.. ఎప్పుడైతే పిల్లలు కూడా ఒకరికి మించి ఒకరు అవకాశాలు అందిపుచ్చుకుంటూ.. కెరీర్ సృష్టించుకోవడం మొదలైందో..ఈ సంబంధాల్లో కూడా %ఎశీఎజూఱవ-ఱశీఅ% మొదలైంది... పిల్లలో ఈర్ష్య, పెద్దల్లో అసూయ..మొదట్లో సక్సెస్ అయిన వారే కుటుంబాలలో మిగిలిన వారికి మార్గనిర్దేశనం చేసే వారు.. మిగిలిన వారికి అరమరికలు లేకుండా అండదండలు అందించే వారు.. తాము ఎదగడంతో పాటు తమ వారు కూడా ఎదగడం కోసం సహాయ పడ్డారు..కానీ ఎప్పుడైతే సర్వీస్ సెక్టార్ ప్రాముఖ్యత పెరగడం మొదలైందో.. ఎప్పుడైతే వేగంగా కెరీర్ దొరకడం మొదలైందో.. వేగంగా కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మారడం మొదలైందో..అంతకు ముందు కన్నా జీవితంలో సౌఖ్యాలు.. విలాసాలు.. పెరిగాయో ఎందుకో మనుషుల వ్యక్తిత్వం మరింత పరిణతి చెందాల్సిన దగ్గర రివర్స్ లో కుంచించుకు పోవడం మొదలైంది పక్కాగా సంబంధాలు పలుచపడటం మొదలైంది.... అంతా కమర్షియల్ అయిపోయింది

ఏ ఇద్దరు కలిసినా తమ పిల్లలు సాధించిన విజయాలు.. కొన్న ఆస్తులు.. చేయించుకున్న నగలు.. వారు పొందుతున్న సాలరీ ప్యాకేజ్.. వారు పొందుతున్న కంఫర్ట్ గురించి తప్ప..వెనుకటి రోజుల్లో లాగా ఆప్యాయంగా నోరారా పలకరించు కోవడమేతగ్గిపోయింది..పలకరించుకున్నా ఏదో మొక్కుబడిగానే...

ఆనాటి రోజుల్లో ఇంట్లో కీడు జరిగినా..శు భకార్యం జరిగినా కనీసం 10 మంది చుట్టాలు వారం పది రోజుల ముందు నుంచే వచ్చి వుండేవారు..

తరువాత కూడా ఇంకో వారం రోజులు వుండేవారు..రాత్రి పూట ఆరుబయట మంచాలు వేసుకుని పొద్దుబోయిందాక చక్కగా కబుర్లు చెప్పుకుంటూ పడుకునే వారు..ఇప్పుడు ఎంత దగ్గర వారి కార్యక్రమం అయినా.. చేసే వారు కూడా ఆప్పో సొప్పో చేసి పక్క వాడి కన్నా ఘనంగా చేయాలి అని చూపించే శ్రద్ధ మన వాళ్ళను దగ్గరగా నిలుపుకుందాము అని మర్చిపోతున్నారు..అటెండ్ అయ్యే వారు కూడా తమ అతిశయం చూపించుకోవడానికి.. తమ స్థితిలో వచ్చిన మార్పు చూపించుకోవడనికి ఇస్తున్న ప్రయారిటీ..పారదర్శక సంబంధాల కి ఇవ్వడం లేదు.. చాలా మొక్కుబడిగా ఆహ్వానాలు హాజరులు మిగిలిపోతున్నాయి..అందరికి పిల్లలు దూరంగా వుంటున్నా.. ఇరుగు పొరుగు నే వుంటున్న రక్త సంబంధీకులు తో కూడా ఆత్మీయ అనుబంధాలు వుంచుకోవడం లేదు..

నిష్కారణంగా చిన్న చిన్న కారణాలు తోనే విపరీతమైన అహం అతిశయం తో వ్యవహరిస్తూ.. అందరికి అందరూ గిరిగీసుకుని బతకడానికి అలవాటు పడుతున్నారు..వయసు పెరిగే కొద్దీ ఓర్పు సహనం పెరగాల్సిన దగ్గర అసూయ ద్వేషాలు పెంచుకుంటున్నారు..నూటికి 90% కుటుంబాలలో పిల్లలు దూరంగానే వుంటున్నారు.. వీళ్లకు పెద్దతనం.. ఒంటరి తనం.. అనారోగ్య సమస్యలు.. మనిషి తోడు అవసరం..

అయినా కొద్దిపాటి కూడా సర్దుబాటు ధోరణితో వుండడం లేదు.. విపరీతమైన స్వార్థం పక్క వాడి నీడ కూడా సహించడం లేదు..

దగ్గరి వాళ్ళ మధ్య కూడా గొడవలు.. మాట్లాడుకోక పోవడం.. షరా మాములు అయిపోయింది...

సినిమా లో రాసిన ఓ చక్కని డైలాగ్ గుర్తుకొస్తుంది........

"“మనం బాగున్నప్పుడు లెక్కలు చూసుకుని... కష్టాల్లో ఉన్నప్పుడు విలువలు మాట్లాడకూడదు”

,వీలైతే మనం బాగున్నప్పుడు కూడా అందరితో కలిసి ఉండాలి మన వారికీ అవసరమైన సహాయం అందించాలి.

చాలా కుటుంబాలలో ఇప్పటికే మనుషులు పలచబడ్డారు..

వలసలు పుణ్యాన.. గత 60-70 సంవత్సరాలుగా అనుసరిస్తూ వచ్చిన ఫ్యామిలీ ప్లానింగ్ వల్ల ఇప్పటికే కుటుంబాల సైజ్ తగ్గిపోయింది..

దానికి తోడు కేవలం కూడూ గుడ్డా కూడా పెట్టని ఈ అడ్డు గోడలు పర్యవసానం..బాధాకరమైన విషయం ఏంటంటే ఒక వేళ పిల్లలు కజిన్స్ మన రూట్స్ కాపాడుకుందాం అనుకున్నా..రిలేషన్స్ లో ఎమోషన్ వుంచుకుందాము అనుకున్నా మెజారిటీ కుటుంబాలలో పెద్ద వాళ్ళు దూరిపోయి అగాధం పెంచుతున్నారు..

చిన్నప్పటి మా రోజులే బంగారపు రోజులు అనిపిస్తున్నాయి..నేడు పిల్లలకు అసలు కుటుంబ సంబంధాలు పరిచయం చేయడం ఇన్వాల్వ్ చేయడం ఎప్పుడైతే తగ్గిపోయిందో..

రేపటి రోజున మన తరువాత మన పిల్లలకు మన అనే వారే లేని.. మిగలని పరిస్థితి సృష్టిస్తున్నాము..

నీ ఇంటికి వస్తే ఏమి పెడతావు? నా ఇంటికి వస్తె ఏమి తెస్తావు అన్న భావన నుంచి కొద్దిపాటి అయినా మార్పు చెందాలి..

అందరూ కొద్దిగా ఆలోచించండి.. మన కుటుంబాల్ని మనమే ఎడం చేసుకుంటూ.. మనలో మనమే దూరం పెంచుకుంటూ ఇంకా సమాజం నుంచి మనం ఏమి ఆశిస్తాము..ఎవ్వరికీ వారు గుండెల మీద చేయి వేసుకుని చెప్పండి.. మన చిన్ననాడు మనం ఏమేమి పొందాము నేడు మన పిల్లలకు ఏమేమి దూరం చేస్తున్నాము? ఇప్పటికే చాలా మంది పెద్దవారు వెళ్ళిపోయారు.. మనకి ఎంత టైం వుంటుందో తెలియదు..

మనం సక్రమంగా ఆరోగ్యంగా వున్నప్పుడే కనీసం మన వాళ్ళ దగ్గర అయినా పనికిమాలిన అహం, అతిశయం, వదిలివెళ్ళుదాం

కామిడి సతీష్ రెడ్డి జయశంకర్
భూపాల్ పల్లి జిల్లా
9848445134

# రాజరాజేశ్వర విద్యాసంస్థల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు.

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 22 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామములో రాజరాజేశ్వర విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి...విద్యార్థులు సాంప్రదాయ వేషధారణలో ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. బతుకమ్మ సంబరాలు అనగానే గుర్తుకు వచ్చింది గౌరమ్మ పూజ అలాంటి గౌరమ్మకి పూజా చేసి విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సామల స్వర్ణలత మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రధానంగా స్త్రీలచే జరుపుకోబడుతుంది అని,బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రంలో భాద్రపదమాసం అమావాస్య నుండి తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారు.తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటిరోజు బతుకమ్మను ఎంగిలిపువ్వు బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు. బతుకమ్మ పండుగకి ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుండి కన్నవారింటికి చేరుకొని పువ్వుల పండుగ జరుపుకోవడానికి తయారవుతారు.తొమ్మిది రోజులు పాటు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడుతారు ఆ తర్వాత దగ్గరలో ఉన్న నీటి కుంటలలో నిమజ్జనం చేస్తారు అని విద్యార్థులకి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఆధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఈవీఎంల గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 22.**

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎంల గోదాంను పరిశీలించారు. గోదాంలో భద్రపరచిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను తనిఖీ చేసి సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతానికి ఎలాంటి లోటు ఉండకూడదని స్పష్టం చేశారు. గోదాంలో భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. 24 గంటల సెక్యూరిటీ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, అగ్ని మాపక పరికరాలు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలని సూచించారు. పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. పారదర్శకమైన ఎన్నికల కోసం అన్ని చర్యలు కచ్చితంగా అమలు చేయాలనీ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సర్ఫరాజ్, సిబ్బంది రాజశ్రీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 22.**

జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బతుకమ్మ పండుగ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవరాత్రుల్లో ప్రతి రోజు బతుకమ్మ వేడుకలు వైభవంగా జరగాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమ తమ కార్యాలయాల్లో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ పండుగ జరపాలని, సద్దుల బతుకమ్మ రోజున ఊరేగింపులో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. విద్యార్థులలో రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన పెంచేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేయాలని ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బతుకమ్మ సంబరాలు




ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువుల వద్ద బతుకమ్మ నిమజ్జనం ప్రాంతాల్లో లైటింగ్, పారిశుధ్యం, భద్రతా చర్యలు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో సద్దుల బతుకమ్మను నిర్వహించేందుకు ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'పోషణ మాసం'కు సంబంధించిన గోడ ప్రతిని అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, డీఆర్డీవో విజయలక్ష్మి, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిపిఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్న, డి పి ఆర్ ఓ విష్ణువర్ధన్, ఉద్యాన వన శాఖ అధికారి రమణ, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డి ఈ హరిభువన్, సిడిపిఓ సరిత, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 89 ఫిర్యాదులు

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, సెప్టెంబర్ 22 :**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 89 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తో పాటు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీడీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, సెప్టెంబర్ 22 :**

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను సోమవారం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఎన్నికల సంఘం డిప్యూటీ సీఈఓ హరిసింగ్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఈవీఎం నోడల్ అధికారి ప్రసాద్ తదితరులు పరిశీలించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ పరిశీలన జరిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించిన కలెక్టర్, అవి నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, జితేందర్ తదితరులు ఉన్నారు.



## దుర్గాదేవి దేవత మూర్తుల శోభాయాత్ర

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూర్ మున్సిపల్ పట్టణం జంబి హనుమాన్ దేవాలయం నుంచి సోమవారము రాయత్ నగర్, చేనేత కాలనీకి చెందిన వందేమాతరం వివిధ కాలనీల్లో ప్రతిష్టించనున్న దుర్గాదేవి విగ్రహమూర్తుల శోభాయాత్రను ఇయర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. శోభాయాత్ర సందర్భంగా మహిళా భక్తులు మంగళహారతులతో నీరాజనం పలికారు. ఈ శోభయాత్రలో వందేమాతరం యూత్ సభ్యులు, కాలానికి చెందిన జిందం నరహరి, ఖాందేశ్ సత్యం, పట్టణ పద్మశాలి అధ్యక్షులు మోహన్ దాస్, ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు రాంప్రసాద్, సడక్ ప్రమోద్, నూకల శేఖర్ పాల్గొన్నారు.




## ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థికి సన్మానం

సన్మానం చేసిన కురువ సంఘ మండల అధ్యక్షుడు మహాలింగప్ప..

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ..... నారాయణ పేట జిల్లా**

కామారెడ్డి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన మండలంలోని చేగుంట గ్రామానికి చెందిన ప్రదీప్ ను కురువ సంఘం మండల అధ్యక్షుడు మహాలింగప్ప మరియు గ్రామస్తులు సోమవారం ప్రదీప్ వాళ్ళ ఇంటిదగ్గర వెళ్లి శాలువాతో సత్కరించి అభినందించారు. మహాలింగప్ప మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతానికి చెందిన ప్రదీప్ అత్యుత్తమ వైద్య విద్య సీటును పట్టుదలతో సీటు సంపాదించడం గ్రామానికి ఎంతో గర్వకారణం అని అన్నారు. ప్రదీప్ ను ఆదర్శనంగా తీసుకొని గ్రామ విద్యార్థులు మరింత ముందుకు సాగాలని పట్టుదలతో చదివి మంచి ఉత్తీర్ణత సాధించి ఉత్తమ డాక్టర్ గా రాణించి గ్రామానికి మరియు మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కోర్సును పూర్తి చేసి డాక్టర్ గా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కుర్వ సంఘం మండల అధ్యక్షుడు మహాలింగప్ప,గ్రామ అధ్యక్షుడు డా.సిద్ధు,శేఖర్,సాయిబన్న,సిద్దప్ప,మల్లప్ప, మాలప్ప పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సాయనిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులు పంపిణీ

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణపేట జిల్లా**

అనారోగ్యం తో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన కృష్ణ మండల మురహరదొడ్డి గ్రామానికి చెందిన కుమ్మరి నారాయణకు రూ.10,000/- (పది వేలు),దయాళ్ సుదర్శన్ కు రూ.20,000/- (ఇరవైవేలు) చెక్కులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు సోమవారం బాధితులకు చెక్కులను అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్ , యువజన కాంగ్రెస్ మండల నాయకులు పల్లె సురేష్,మండల కాంగ్రెస్ నాయకులు సుదర్శన్, సంతోష్ పాటిల్,మాజీ ఎంపీటీసీ నాగప్ప,రాకేష్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## అదనపు కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని పెన్ గంగ భవన్ లో సోమవారం అదనపు కలెక్టర్ కార్యాలయంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.ప్రారంభ అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,రెవెన్యు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**




అమరచింత మండల కేంద్రంలో వెలసిన శ్రీశ్రీ కాళికాదేవి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మొదటి రోజు సోమవారం శ్రీ బాల త్రిపుర సుందరి దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. మొదటిరోజు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## అదనపు కలెక్టర్ గడ్డం నగేష్.. ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 120 దరఖాస్తులు వచ్చాయి. ప్రజల నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అర్జీలు స్వీకరించి, ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 28, డీఆర్డీఓకు 27, హౌసింగ్ శాఖకు 16, ఎస్డీసీకి 12, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా పంచాయతీ అధికారికి ఐదు చొప్పున, జిల్లా విద్యాధికారి, జిల్లా ఉపాధి కల్పన అధికారికి నాలుగు చొప్పున, ఎస్పీ ఆఫీస్ కు 3, ఏడీ (ఎస్ ఎల్ ఆర్), జిల్లా పౌర సరఫరాల అధికారి, అటవీ శాఖ, సెస్ కు రెండు చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా రవాణా శాఖ అధికారి, సీపీఓ, డీఏఓ, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎల్డీఎం, జీఎం ఇండస్ట్రీస్, ఎంపీడీవో తంగళ్ళపల్లికి ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఈనెల 23 నుంచి సదెరన్ శిబిరాలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ఈనెల 23 నుండి 26 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సదరన్ శిబిరాలు నిర్వహించనున్నారు. 23న కంటిచూపు, 24న వినికిడి, 25న ఆర్థో, 26న మానసిక శిబిరాలకు దివ్యాంగులు మెడికల్ డాక్యుమెంట్లు, ఎక్స్ %-%రే మరియు %ఖణ×ణ% అప్లికేషన్ ఫామ్, ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఫోన్ నెంబర్ తమ వెంట తీసుకుని ఉదయం 09.30 గంటలకు ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలి.

# గుర్తు తెలియని మగ శవం లభ్యం...

సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా

మండలంలోని గుడేబల్లూర్ గ్రామానికి చెందిన కొంకల్ రామకృష్ణ జాతీయ రహదారి 167 రోడ్డు బ్రిడ్జి సమీపంలో రోడ్డు పక్కన ఎడమ డివైడర్ పక్కన ఒక గుర్తు తెలియని మగపురుషుని శవం పడియున్నదని గుడేబల్లూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు స్వామికు సమాచారం ఇవ్వగా రఘు స్వామి అక్కడకు వెళ్లి చూడగా ఒక గుర్తు తెలియని బాగా డీ కంపోస్ అయినటువంటి శవం ముఖముగా సరిగా కనిపించదు అతని వయస్సు సుమారు 30 నుండి 35 సంవత్సరములు ఉండవచ్చు. నల్లని పాయింటు ,డార్క్ బ్రౌన్ కలర్ ఫుల్ షర్టు డ్రాయర్ ధరించి ఉన్నాడు మొత్తం వెతకదా ఎటువంటి అడ్రసు తెలియలేదు గ్రామపంచాయతీ కార్యదర్శి రఘుస్వామి ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్సై నవీద్ తెలిపినారు.



## ఈ నెల 25న మక్తల్ లో ఎమ్మార్పీఎస్ సన్నాహక సమావేశం.

### కృష్ణ -మాగనూర్ మండలాల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి బోడి తేజ మాదిగ

సమయజ్యోతి న్యూస్ కృష్ణ....
నారాయణపేట జిల్లా



వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకుడు.పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఈనెల 25న (గురువారం)మక్తల్ పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సన్నాహక సదస్సు కు ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారు.కనుక ఉమ్మడి కృష్ణ-మాగనూర్ మండలంలోని అన్ని గ్రామలోనీ వికలాంగులు వృద్ధులు ఒంటరి మహిళలు. పెద్ద ఎత్తున పాల్గొని. ఈ సన్నాహక సదస్సు విజయవంతం చేయాలని ఉమ్మడి మండలాల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి బోడి తేజ కోరారు.

# పేదలంటే జగన్‌కు ఎందుకో కక్ష

## అసెంబ్లీలో బిజెపి సభ్యుడు విష్ణుకుమార్ రాజు

అమరావతి,సెప్టెంబర్22(సమయజ్యోతి):

ప్రజావేదికను కూల్చిన వ్యక్తి ఇళ్లను కూడా కూల్చేస్తారని ఎవరూ ఊహించలేదని భాజపా శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు అన్నారు. శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. అందరికీ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. బలహీన వర్గాలంటే జగన్‌కు ఎందుకంత కక్షనో అర్థం కావట్లేదని పేర్కొన్నారు. ఇసుక పాలసీని తీసుకొచ్చి నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. కాంట్రాక్టర్లను కూడా వేధించి ఇబ్బందికి గురి చేసిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. విధ్వంసానికి మరోపేరు ఆయనే అని మండిపడ్డారు.మరోవైపు భాజపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 'థాంక్యూ మోదీ' నినాదంతో అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. 'థాంక్స్ మోదీ' స్టిక్కర్ టీ-షర్ట్స్ ధరించి సభకు వచ్చారు. జీఎస్టీ సంస్కరణలపై మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపారు. భాజపా నేతలతో కలిసి ఎమ్మెల్సీలు జకియా ఖానమ్, పోతుల సునీత జీఎస్టీ కండువాలతో హాజరయ్యారు.

# దేవి నవరాత్రి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో

ఇందూరు సిర్నపల్లి గడి దేవీ నవరాత్రుల సర్వజనిక సమితి ఆధ్వర్యంలో 15వ వార్షిక శరన్నవరాత్రుల ఉత్సవాల కరపత్రాలు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి, ఉపాధ్యక్షులు బుస్సాపూర్ శంకర్, కోశాధికారి బీ లింగయ్య, ప్రధాన కార్యదర్శి శిలా శ్రీనివాస్, కార్యదర్శి శ్రీకాంత్ తో కలసి విడుదల చేశారు.



# ప్రజావాణిలో 82 దరఖాస్తుల స్వీకరణ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

జిల్లా కేంద్రం ఆదిలాబాద్ లోని కలెక్టర్ కార్యాలయం నందు ప్రతి సోమవారం నిర్వహించు ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జిదారులు వారి సమస్యల పరిష్కారానికి అదనపు కలెక్టర్ శ్యామలాదేవి కి అర్జీలను సమర్పించారు.ఈ సందర్భంగా ఆయా వివిధ శాఖలకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందిస్తూ తక్షణమే పరిష్కరించాలని ఆమె ఆదేశించారు.ఈ సందర్భంగా 82 దరఖాస్తులు వచ్చాయని ఆమె తెలిపారు.ఈ గ్రీవెన్స్ లో ఆయా శాఖల జిల్లా అధికారులు,రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 23నుండి అధికారికంగా బతుకమ్మ సంబరాలు - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :



రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లాలో ఆయా సంబంధిత శాఖలలో బతుకమ్మ సంబరాలు మంగళవారం సెప్టెంబర్ 23 నుండి ప్రారంభించనున్నారని,మొదటగా ఎస్సీ,బీసీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖలకు సంబందించి ఎస్సీ డెవలప్మెంట్ కార్పొరేషన్ శాఖలో మంగళవారం సాయంత్రం 4 00 గంటలకు ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.బతుకమ్మ ప్రకృతి పండుగ ప్రకృతిలో దొరికే గానుగ,తంగేడు పూలు,రుద్రాక్షాలు,బంతి,చామంతి తీరొక్క పూలతో తీరు తీరు బతుకమ్మను పేర్చి అవే పువ్వులను నీటిలో వేసే ప్రకృతి పండుగ,ఇది పర్యావరణాన్ని గౌరవించే పండుగ,ఈ బతుకమ్మను గౌరమ్మ అని కూడా అంటారు.ఈ పండుగ తెలంగాణ సాంస్కృతి,సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉంటుంది.ఈ బతుకమ్మ పండుగ ప్రతి సంవత్సరం భాద్రపద అమావాస్య నుండి అశ్వయుజ శుక్ల అష్టమి వరకు తొమ్మిది రోజులు బతకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రమంతటా ఘనంగా జరుపుకుంటారు.ఈ బతుకమ్మ పండుగను కథలు కథలుగా చెప్పుకుంటారు.పూర్వము చోళ రాజు,ధర్మాంగుడు అనేవారు ఉండేవారు.అతనికి చాలా సంవత్సరాలు సంతానం లేదు,ఎన్నో తపస్సులు ప్రార్థనల తర్వాత ఒక ఆడబిడ్డ జన్మించింది.ఆ బిడ్డ పేరు బతుకమ్మ అని పెట్టారు.బతుకు అంటే జీవితం అమ్మ అంటే స్త్రీ అని అర్థం అలాగే ఇంకో కథ శివుడితో లేని పార్వతిని గౌరమ్మ బతుకమ్మగా కొలుస్తారు.ఈ పండుగను 9 రోజులు ఘనంగా జరుపుకుంటారు.చెరువులు,కుంటలు నిండి ఆలుగు పరంగా పాడిపంటల తోటి పల్లెలు మురువంగా,పల్లె పాటలు పాడి ఆడ పడుచులు ఆడంగా అంటూ పండు వెన్నెల్లో మహిళలంతా కోలాటమాడుతూ సరదాగా జరుపుకునే పండుగ మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ,రెండవ రోజు అటుకుల బతుకమ్మ,మూడవరోజు ముద్దపప్పు బతకమ్మ,నాలుగవ రోజు నాన బియ్యం బతుకమ్మ,ఐదవ రోజు అట్ల బతుకమ్మ,ఆరవ రోజు అలిగిన బతుకమ్మ,ఏడవ రోజు వేపకాయ బతుకమ్మ,ఎనిమిదవ రోజు వెన్న ముద్ద బతుకమ్మ,తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ.ప్రతిరోజు తీరోక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి తీరు తీరు నైవేద్యములు రోజుకు ఒక తీరు సమర్పిస్తారు.ఈ బతుకమ్మ పండుగ మహిళలు జరుపుకునే పండుగ స్త్రీ శక్తిని చాటే పండుగ సద్దుల బతుకమ్మ రోజు అమ్మలక్కలంతా పట్టుచీరలు కట్టుకొని ఆడబిడ్డలు పుట్టింటి బిడ్డలంతా పిండి వంటలు చేసి పాటలు పాడుకుంటూ కోలాటమాడుకుంటూ ఊరి చివరి చెరువు కట్ట వరకు వెళ్లి అక్కడ బతుకమ్మను నిమజ్జనం చేస్తారు.మా పిల్ల,పాపలు,పాడిపంటలు సల్లంగా ఉండాలని మల్లోచ్చే ఏటికి మరల రావాలని మహిళామణులంతా మొక్కులు మొక్కి బతుకమ్మను సాగనంపుతారు.ఈ బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహిస్తుంది.జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ పండుగ నిర్వహించాలని అన్నారు.మున్సిపాలిటీలు,గ్రామాలలో బతుకమ్మ ఆడే ప్రాంతాలు,బతుకమ్మను నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని,మైక్ ఏర్పాటు చేయాలని,పరిసరాలను శు భ్రపరచాలని,నిమజ్జనం ప్రాంతంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని అన్నారు.ఈ సందర్భంగా బతుకమ్మ సంబరాలకు కమిటిని ఏర్పాటు చేయడం జరిగిందని అందులో అదనపు కలెక్టర్ ఛైర్మెన్, డిడబ్ల్యూఓ,ఎస్సీ డెవలప్మెంట్,ప్రజా సంబంధాల శాఖ,రూరల్ డెవలప్మెంట్,మున్సిపల్,యూత్ శాఖల అధికారులను సభ్యులుగా ఏర్పాటు చేయడం జరిగింది.

## క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### మధ్యప్రదేశ్ నుంచి నేపాల్ వెళ్తున్న 150 మంది ప్రయాణికుల వాహనం బోల్తా

సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 22 బజార్ హత్నూర్

దగ్గరుండి అంబులెన్స్ ను పిలిపించి బోథ్ ఏరియా ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే మధ్యప్రదేశ్ నుంచి నేపాల్ కి 150 మంది ప్రయాణికులతో వెళ్తున్న వాహనం బోథ్ మండలంలోని సాకేర గ్రామం వద్ద బోల్తా పడగా అటుగా వెళ్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తక్షణమే అంబులెన్స్ ను పిలిపించి దగ్గరుండి క్షతగాత్రులను బోథ్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి డాక్టర్లకు చారవాణిలో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు



# ట్రంప్ నిర్ణయంతో టెక్ కంపెనీలకు భారం

## ఏటా 14 బిలియన్ డాలర్లు వెచ్చించాల్సి ఉంటుంది

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22(సమయజ్యోతి):**

అమెరికా టెక్ కంపెనీల యాజమాన్యాలు ఇకనుంచి హెచ్1బీ వీసాలపై ఏటా 14 బిలియన్ డాలర్లు వెచ్చించాల్సి రావొచ్చుని అంచా వేస్తున్నారు. వీటి ఫీజు ను భారీగా పెంచి లక్ష డాలర్లు చేయడం సంస్థలకు మోయలేని భారంగా మారే ప్రమాదం ఉంది. ఈమేరకు ఫైనాన్షియల్- టైమ్స్ ఓ కథనం వెలువరించింది. ఫిబ్రవరిలో లాటరీలో రానున్న కొత్త దరఖాస్తులకు మాత్రమే ఇది వర్తించనుంది. అమెరికన్లను నియమించుకొనేలా కంపెనీలపై ఒత్తిడి చేయడమే లక్ష్యంగా ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొన్నారు. గతేడాది అన్నీకలిపి 1,41,000 హెచ్1బీ వీసాలు జారీ చేసినట్లు- అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ లెక్కలు చెబుతున్నాయి. అదేస్థాయిలో వీసాలు జారీ చేస్తే.. వాటి కోసం చెల్లించాల్సిన ఫీజు మొత్తం 14 బిలియన్ డాలర్లుగా అంచనాలు ఉన్నాయి. ఈ నిర్ణయం స్టార్టప్ సంస్థలకు శరాఘాతమేనని స్టార్టప్ ఇంక్యుబేటర్ వై కాంబినేటర్ సీఈవో గారీటాన్ వెల్లడించారు. విదేశాల్లోని టెక్ హబ్‌లకు ఇది ఓ బహుమతిగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. ట్రంప్ నిర్ణయాన్ని కోర్టుల్లో సవాలు చేసే అవకాశం ఉందని ఓ న్యాయవాది వెల్లడించారు. ఈ వీసాలపై అధికారాల పరిధిని దాటి నిర్ణయం తీసుకొన్నారని చెబుతున్నారు. ట్రంప్ ప్రకటనను న్యాయస్థానాలు అడ్డుకొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. వీసాకు అవసరమైన కనీస వేతనం పెంపు వంటి విస్తృత మార్పులపై ట్రంప్ కార్యవర్గం గురిపెట్టి ఈ ప్రకటన చేసిందన్నారు. ఇప్పటికే కొందరు రిపబ్లికన్ చట్టసభ సభ్యులు లాటరీ విధానంలో కాకుండా.. జీతాల ఆధారంగా ఈ వీసాలు మంజూరుచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# కెనడాలో ఖలిస్తానీ ఉగ్రవాది అరెస్ట్

## పన్నూకు అత్యంత సన్నిహితుడుగా పేరు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్22(సమయజ్యోతి)**

ఖలిస్థానీ ఉగ్రవాది ఇందర్జీత్ సింగ్‌గోసల్ కెనడాలో అరెస్టయ్యాడు. సిఖ్స్ ఫర్ జస్టిస్ అనే వేర్పాటు-వాద సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకడైన గుర్‌పత్వంత్ సింగ్ పన్నూకు అతడు సన్నిహితుడు. 2023 నుంచి గోసల్ కెనడాలో ఎస్ఎఫ్‌జే కార్యకలాపాలు చూసుకుంటున్నాడు.ఆయుధాలు కలిగిఉండటం సహా పలు అభియోగాలపై గోసల్‌ను అట్టావాలో తాజాగా అదుపులోకి తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. గత నవంబర్‌లోనూ కెనడా పోలీసులు అతడిని అరెస్టు చేశారు. గ్రేటర్ టొరంటో ఏరియాలోని ఒక హిందూ ఆలయం వద్ద చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలో ప్రమేయం ఉందని ఆ సమయంలో ఆరోపణలు వచ్చాయి. తర్వాత షరతులతో కూడిన బెయిల్ మంజూరు అయింది. ఇదిలాఉంటే.. ద్వైపాక్షిక సంబంధాల్లో ఒక కొత్త అధ్యాయానికి తెరతీసేందుకు భారత కెనడాల మధ్య అంగీకారం కుదిరిందని ఇటీవల మన విదేశాంగ ప్రకటించింది. ఈ అంగీకారంలో భాగంగా ఉగ్రవాదం, అంతర్జాతీయ నేరాలను ఎదుర్కొనేందుకు కలిసి పనిచేయాలని నిర్ణయించినట్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. 2023లో ఒక సిక్కు వేర్పాటు-వాది హత్య అనంతరం ఇరు దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం రెండు దేశాలు సంబంధాలను పునరుద్ధరించు కుంటున్నాయి. దానిలో భాగంగా భారత్, కెనడాలు ఉపసంహరించుకున్న రాయబారులను ఇటీ-వల తిరిగి నియమించుకున్నాయి. అనంతరం సంబంధాల పునరుద్ధరణే లక్ష్యంగా దేశ రక్షణ సలహాదారు అజిత్ డోభాల్, కెనడా భద్రతా సలహాదారు నథాలీ డ్రౌయిన్‌ల మధ్య చర్చలు జరిగాయి. జూన్‌లో కెనడాలో జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ ఇరు దేశాల సంబంధాలపై అక్కడి ప్రధాని మార్క్ కార్నీతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అరెస్ట జరగడం విశేషం.

# కార్యకర్తలే నా బలం, నా వాళ్ళను కంటికి రెప్పలా కాపాడుకుంటా.మంత్రి సీతక్క.

**మంగపేట సెప్టెంబర్ 22 స్రమయజ్యోతి**

మంగపేట మండలం లోని రాజుపేట గ్రామానికి చెందిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు తండ్రి కర్రీ నర్సయ్య తీవ్ర జ్వరం తో బాధపడుతూ హన్మకొండ లోని శ్రీ వర్ష హాస్పిటల్ లో చికిత్స పొందుతూ స్వర్గస్థులు అవ్వగా వారి నివాసం వద్దకు వెళ్లి అయన చిత్ర పటానికి పూల మాల వేసి అయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలే నా కుటుంబం వాళ్లే నా బలం నా బలహీనత కూడా నా కుటుంబం సభ్యులను కంటికి రెప్పల కాపాడుకుంటూ, కడుపులో పెట్టుకొని చూసుకుంటా అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు...





# డివైడర్‌ను ఢీకొన్న కారు: ఇద్దరు మృతి

**జడ్చర్ల,సెప్టెంబర్ 22(సమయజ్యోతి):**

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 44వ జాతీయ రహదారిపై రాజాపూర్ వద్ద రెండు కార్లు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. డ్రైవర్ నిద్రమత్తులో జారుకోవడంతో కారు డివైడర్ ను ఢీకొని అనంతరం మరో కారుపై ఎగిరిపడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు దుర్మరణం చెందారు. మృతులు వనపర్తి ప్రాంతానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. వాహనదారుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ట్రాఫిక్ జామ్ కావడంతో క్రేన్ సహాయంతో వాహనాలను పక్కకు తొలగించారు.

# ఓటుకు నోటు కేసులో ముగిసిన విచారణ

## తీర్పును రిజర్వ్ చేసిన సుప్రం కోర్టు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22(సమయజ్యోతి):**

ఓటుకు నోటు కేసు కేసుపై సుప్రీంకోర్టు సోమవారం విచార జరిపి, తీర్పును రిజర్వు చేసింది. రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ కొన్ని రోజుల క్రితం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఎఫ్ఐఆర్‌లో, ఛార్జిషీట్ లో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టుకు వెల్లడించారు. కేసు ప్రాథమిక దశలోనే నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిందని చెప్పారు. కేసులో కీలక నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎఫ్ఐఆర్ కొట్టి వేయటం మొత్తం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసి దర్యాప్తు కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కాగా, జెరూసలెం మత్తయ్య తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ హైకోర్టు అన్ని అంశాలను పరిశీలించిన తరువాతే ఉత్తర్వులు ఇచ్చిందని వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసులో సిఎం ఉన్నా నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టి వేయటాన్ని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయటం అభినందనీయ మన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి స్పందిస్తూ అది రాష్ట్ర ప్రభుత్వనికి ఉన్న నిబద్ధత అని పేర్కొన్నారు.

# జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు ఎదురుదెబ్బ

## ఇడి కేసు కొట్టేయాలన్న పిటిషన్ తిరస్కరణ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్22(సమయజ్యోతి):**

మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కుఎదురుదెబ్బ తగిలింది. తనపై ఉన్న రూ.215 కోట్ల ఈడీ కేసును కొట్టివేయాలంటూ సుప్రీంకోర్టులో ఆమె పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సోమవారం ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఇదీ నేపథ్యం... ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్ ప్రధాన నిందితుడిగా ఉన్న రూ.200 కోట్ల దోపిడీ కేసులో జాక్వెలిన్‌ను ఈడీ నిందితురాలిగా పరిగణించిన సంగతి తెలిసిందే. దోపిడీ చేసిన డబ్బు నుంచి నటి లబ్ధి పొందినట్లు దర్యాప్తులో గుర్తించామని ఈడీ వర్గాలు వెల్లడించాయి. సుకేశ్ చంద్రశేఖర్ దోపిడీదారు అని జాక్వెలిన్‌కు ముందే తెలుసని, అయినప్పటికీ అతడితో సాన్నిహిత్యాన్ని కొనసాగించారని సదరు వర్గాలు పేర్కొన్నాయి. దాదాపు రూ.200కోట్ల మనీలాండరింగ్ కేసులో ప్రధాన నిందితుడైన సుకేశ్ నుంచి జాక్వెలిన్ ఖరీదైన బహుమతులు అందుకున్నట్లు- వార్తలు వచ్చాయి. అత్యంత ఖరీదైన డిజైనర్ బ్యాగులు, జిమ్ సూట్లు-, వజ్రాల చెవిపోగులు, బ్రాస్‌లెట్, మినీ కూపర్.. ఇలా దాదాపు రూ.10కోట్ల విలువైన కానుకలను జాక్వెలిన్, ఆమె కుటుంబసభ్యులకు సుకేశ్ ఇచ్చినట్లు- ఈడీ దర్యాప్తులో గుర్తించింది.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక

## పైలట్ల పనితీరుపై విమర్శలు సరికాదని సుప్రీం వ్యాఖ్య

**న్యూఢిల్లీ,సెప్టెంబర్22(సమయజ్యోతి):**

అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక నివేదికపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పైలట్ల పనితీరులో లోపాలు ఉన్నట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఈ నివేదికపై ఊహాజనిత కథనాలు దురదృష్టకరమని, అది బాధ్యతారాహిత్యమేనని పేర్కొంది. ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కు నోటీసులు ఇచ్చింది. జూన్ నెలలో అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు- ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు- ఆ నివేదికలో వివరించింది. దర్యాప్తు కొనసాగుతోందని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది. ఆ తర్వాత అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. ఎయిరిండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారంటూ ఊహాజనిత వార్తలు ప్రచురించాయి. దర్యాప్తు కొనసాగుతోన్న దశలో ఇటు-వంటి చర్యలు బాధ్యతారాహిత్యంతో కూడినవని అప్పట్లో ఏఏఐబీ ఖండించింది. ఈనేపథ్యంలో స్వతంత్ర దర్యాప్తు కోసం పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. అసలు ఏం జరిగిందో గుర్తించేందుకు ÷-లఫైట్ డేటా రికార్డర్‌ను పరిశీలించేందుకు నిపుణులను అనుమతించాలని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందించింది.న్యాయపరమైన, నిష్పాక్షిక దర్యాప్తు వరకు చూసుకుంటే అది ముఖ్యమే. కానీ ఆ వివరాలన్నీ బహిర్గతం చేస్తే.. పాడ్‌కాస్టుల్లో కొత్త సిద్ధాంతాలు అల్లేస్తారు. ఎవరైనా బాధ్యతారహితంగా పైలట్‌ది తప్పు అని చెప్తే.. అది ఆ కుటుంబంపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఒకవేళ.. తుది నివేదికలో ఆ పైలట్ పేరు లేకపోతే.. అప్పుడు ఏం చేస్తాం అని ప్రశ్నించింది.

# ఎన్‌కౌంటర్‌లో మరో ఇద్దరు అగ్రనేతల హతం

**రాయపూర్,సెప్టెంబర్22(సమయజ్యోతి):**

ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో ఇద్దరు అగ్రనేతలు హతమయ్యారు. ఎదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ- సభ్యులు ఇద్దరు మృతిచెందారు. మృతులను మావోయిస్టు కేంద్ర కమిటీ- సభ్యులు కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ రాజు, కడారి సత్యానారాయణ రెడ్డి అలియాస్ కోసాగా గుర్తించారు. ఘటనా స్థలిలో ఏకే 47, ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌ను బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ధ్రువీకరించారు.

--------

# మండలాన్ని అభివృద్ధి లో అత్యున్నత స్థాయికి తీసుకొని పోవడమే నా లక్ష్యం.

కమలాపురంలో 15 లక్షలతో సీసీ రోడ్డు శంకుస్థాపన.

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు.

పుష్కరాళ్ల వరకు మంగపేటలో సెంట్రల్ లైటింగ్.

ఎర్రవాగు బాధితులకు మంత్రి సీతక్క దుస్తుల పంపిణి.

**మంగపేట సెప్టెంబర్ 22. స్రమయజ్యోతి**



ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం లో సోమవారం మంత్రి సీతక్క పర్యటించారు. మొదట ఎర్రవాగులో ఇటీవల చేపట్టిన చెట్ల తొలగింపు పనులను పరిశీలించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎర్రవాగు ముంపు బాధితులై 40 మంది నిర్వాసిత కుటుంబాలకు చీరలు, దుప్పట్లు అందజేశారు. అనంతరం కమలాపురంలో 15 లక్షల రూపాయలతో నిర్మించే సంత రోడ్డుకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మంగపేట మండల కేంద్రం ప్రజల చిరకాల వాంఛగా ఉన్న గంపోనిగూడెం క్రాస్ నుండి గౌరారంవాగు కొత్త బ్రిడ్జి వరకు డబుల్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ పనులను 2027 గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టనున్నట్లు తెలిపారు 2015లో నిర్మించిన పుష్కరఘాట్ గోదావరి వరదలో కొట్టుకుపోయినందున దాని స్థానంలో కొత్త పుష్కరఘాట్ నిర్మించనున్నట్లు తెలిపారు. గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోదావరి పరివాహక ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం జలవనరుల శాఖ నుండి 50 కోట్లతో మల్లూరు శ్రీలక్ష్మినసింహాస్వామి ఆలయ అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. మండలంలోని కోమటిపల్లి రోడ్డులోని ముక్కుడు పోశమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం షెడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు.మండలంలోని 25 పంచాయతీల్లో ఎక్కడ రోడ్లు పాడైన కొత్త రోడ్లు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలోనే పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంబించనున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు 4 సంవత్సరాల కాలంలో ఇచ్చి పేదలను ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి సీతక్క తెలిపారు. అనంతరం రాజుపేటలో కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ కరి నాగేంద్రబాబు తండ్రి మరణించగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మంత్రి వెంట మండల పార్టీ అద్యక్షుడు మైల జయరాంరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా అద్యక్షుడు అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, గ్రందాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, చింత పున్నారావు, పచ్చా శేషగిరి రావు, వైకుంఠం, బట్టర్శెట్టి గౌతమ్, పెద్ది నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా యూరియా రవాణా చేస్తున్న డిసిఎం వాహనాన్ని పట్టుకున్న టాస్క్ ఫోర్స్. సిఐ. కృష్ణమూర్తి

**మెదక్ జిల్లా ( సమయజ్యోతి )( సెప్టెంబర్ 22**

జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ శ్రీ కృష్ణమూర్తి తన సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారంపై దాడి చేసి, అక్రమంగా యూరియాను రవాణా చేస్తున్న ఒక డీసీఎం వాహనాన్ని పట్టుకున్నారు. వాహనంలో మొత్తం 250 యూరియా సంచులు ఉండగా, ఆ వాహనాన్ని టేక్మాల్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "రైతుల కోసం ప్రభుత్వం అందజేస్తున్న యూరియాను కొంతమంది వ్యక్తులు దాచిపెట్టి బ్లాక్ మార్కెట్ చేస్తున్నారు. అలాంటి వారు రైతులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరిస్తే, వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటాము. ఎవరైనా ఫారంలలో అక్రమంగా యూరియాను నిల్వచేస్తే, వారిపై కూడా కఠినమైన కేసులు నమోదు చేస్తాము" అని హెచ్చరించారు.రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు మెదక్ జిల్లా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తారని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.




## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

**(కుల్కచర్ల : సమయజ్యోతి : సెప్టెంబర్ : 22)**

భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని కుల్కచర్ల మండల కేంద్రం నందు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్, కార్యకర్తల ఆధ్వర్యంలో సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా శ్రేష్టభారత్ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ , జ్యోతిరావు పూలే, తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాల చుట్టూ మరియు బహిరంగ ప్రదేశాలలో నిండిపోయిన చెత్తను సంపూర్ణంగా సేకరించి శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర టెలికాం కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా సరే రోడ్ల పైన గాని, కాలనీలో గాని బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేయకూడదని, చెత్త వేయడం ద్వారా ఆ ప్రదేశం మొత్తం అపరిశుభ్రంగా మారి పరిసరాలు కలుషితమవుతాయని తద్వారా ప్రజలు అనారోగ్యాలకు గురి అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. కావున ఎవరి ఇంటిలో ఉన్న చెత్తను వారే శుభ్రం చేసుకుని ఎప్పటికప్పుడు చెత్త బండిలో వేయాలని ప్రజలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గాదె మహిపాల్, కార్యదర్శి పోమాల నరేష్, మల్లేష్, భీమయ్య, మహిపాల్, అంజి, రాజు, రామచంద్రయ్య, గోపాల్, శ్రీశైలం, రాములు, ప్రవీణ్, నరసింహులు, కృష్ణయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.



## హన్వాడ మండలంలో మరో ఆణిముత్యం

**మహబూబ్ నగర్ (సమయజ్యోతి జిల్లా రిపోర్టర్ )సెప్టెంబర్ 22**

హన్వాడ మండలం టంకార గ్రామంలో పేదరికాన్ని జయించి ఒక పేదింటి యువతి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. కామారం నవనీత నీట్ పరీక్షల్లో మంచి ర్యాంకు సాధించి మహబూబ్నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు పొందింది. నవనీత తండ్రి రాములు పశువుల కాపరిగా, నవనీత తల్లి గంగమ్మ రోజు కూలి గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. కడు పేదరికంలో ఉన్నప్పటికీ నవనీత ఎంతో పట్టుదలతో చదువుపై దృష్టి ఉంచి పదవ తరగతి వరకు గురుకులాలో చదివింది. ఇంటర్ గురుకుల కళాశాలలో పూర్తి చేసింది. నీట్ లో మంచి ర్యాంక్ సాధించి ఎంబిబిఎస్ సీటు సంపాదించి, టంకార గ్రామానికి మరియు హన్వాడ మండలానికి మహబూబ్నగర్ జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చింది. మహబూబ్నగర్ జిల్లా అన్వాడ మండలం టంకార గ్రామంలో మరో ఆణిముత్యం గా మెరిసింది. ఆమె చదువు ముందుకు సాగుట కొరకు దాతలు ఎవరైనా వచ్చి సహకరించాలని కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్నారు. నవనితను ఇతర విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.



## లీకేజ్ తో వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

**పిట్లం (సమయజ్యోతి రిపోర్టర్) సెప్టెంబర్ 22**

పిట్లం. కామారెడ్డి జిల్లా పిట్లం మండల లోని మిషన్ భగీరథ పైపు పగిలి నీరు వృధాగా పోతున్నాయి బస్టాండ్ లోనికి వెళ్లి ప్రధాన రహదారిపై ఈ లీకేజీ ఏర్పడింది దానికి తోడు వర్షం నీరు వల్ల ప్రయాణికులు మరియు రాజీవ్ గాంధీ కాలనీ వాసుల ఇళ్లలోకి నీరు వెళ్లడంతో చాలా ఇబ్బంది పడ్డారు సంబంధిత అధికారులు స్పందించి ఈ యొక్క వికేసిని నివారించేలా చూడాలని కాలనీవాసులు కోరుచున్నారు



## జిల్లా కలెక్టర్ కార్యాలయం విద్యా నిధికి చేయూత ఇవ్వండి


**మహబూబ్ నగర్ (సమయజ్యోతి జిల్లా రిపోర్టర్)సెప్టెంబర్ 22**

విద్యా నిధికి ఐదు లక్షల విరాళం ఇచ్చిన ప్రముఖ న్యాయవాది ప్రతాప్ కుమార్ మహబూబ్ నగర్ నగరంలో అన్ని రంగాల్లో ఉన్న ప్రముఖులు విద్యా నిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, సూచించారు. మహబూబ్ నగర్ నగరానికి చెందిన ప్రముఖ న్యాయవాది ప్రతాప్ కుమార్, విద్యా నిధికి 5 లక్షల రూపాయల చెక్కు ను ఎమ్మెల్యే సమక్షంలో, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. విద్యా నిధికి విరాళం ఇచ్చిన ప్రముఖ న్యాయవాది ప్రతాప్ కుమార్ ను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా నిధికి వచ్చే ప్రతి పైసా కూడా విద్యాభివృద్ధికే ఖర్చు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మహబూబ్ నగర్ లో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి చాలా గొప్పదని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎమ్మెల్యే గారు ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. విద్యా నిధికి ఐదు లక్షల రూపాయల విరాళం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ

**మహబూబ్ నగర్ (సమయజ్యోతి జిల్లా రిపోర్టర్)సెప్టెంబర్ 22**



జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి డి. ఇందిరా, తేదీ 20.09.2025 న డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, మహబూబ్నగర్ నందు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి డి. ఇందిరా అధ్యక్షతన ఎల్ ఎస్ యూ సి, ఎల్ ఎస్ యూ ఎం, కమిటీ మెంబెర్స్ మరియు ప్యానెల్ లాయర్స్ కు వర్చువల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు లీగల్ ఎయిడ్ కేసెస్, లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ మరియు లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ మనోన్నాయ్ వారి పని తీరు గురించి చర్చించడం జరిగినది మరియు వారి సందేహాలకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది.

## పరమహంస నడియాడిన అవనిలో ఎందుకింత హింస

**ఆత్మకూర్( సమయజ్యోతి ప్రతినిధి) సెప్టెంబర్ 22**

పొద్దు పొడిస్తే పగలు ప్రతీకారాలు రుధిరపు మరకలేనా పుడమిపైప్రతీకారేచ్ఛకు స్వేచ్ఛ ఆవిరై పోతుంటే శాంతికి నెలవెక్కడ ఒక్కసారి ఆలోచించండి ప్రతి మనిషలోని దురాలోచనలను దునుమాడి శాంతికి దారులు వేద్దాం రండి శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి). మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్. యాదాద్రి భువనగిరి జిల్లాతెలంగాణ రాష్ట్రం. చరవాణి 9347042218



## గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**పాల్వంచ మండలం,22సెప్టెంబర్,(సమయజ్యోతి రిపోర్టర్)**

గ్రేటర్ ఎక్స్ లెన్సీ అవార్డు గ్రహిత టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములును సుజాతనగర్ లోని వారి నివాసంలో సోమవారం పాల్వంచ పట్టణ ఐ. యన్. టీ. యూ. సీ అధ్యక్షులు బాణోత్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాము నాయక్, లాలు నాయక్,తులసీరాం నాయక్ లు శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవలకు చిరునామా, నమ్ముకున్న కార్యకర్తలకు అండగ ఉండే నాగా సీతారాములు మరెన్నో పురస్కారాలు అందుకోవాలని అభిలాసించారు.



## పాల్వంచ పబ్లిక్ పార్క్ ని పరిశీలించిన కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్

**పాల్వంచ మండలం, 22 సెప్టెంబర్,(సమయజ్యోతి రిపోర్టర్)**

పాల్వంచ పబ్లిక్ పార్క్ లో వర్షం పడితే ఇబ్బందులు పడుతున్నాం అని కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్లిన వాకర్స్ వెంటనే స్పందించి వర్షం లోనే పార్క్ కి వచ్చి స్వయంగా పరిశీలన చేసి అవసరం ఐనా లైటింగ్ వర్షం పడితే ఉండటానికి రేకుల షెడ్ ఏర్పాటు చేస్తా హామీ ఇచ్చి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత అనంతరం కమిషనర్ గారిని సన్మానం చేసిన వాకర్స్



## పాండురంగాపురం గ్రామ సమస్యలపై వినతిపత్రం సమర్పణ.

**పాల్వంచ మండలం, 22 సెప్టెంబర్,(సమయజ్యోతి రిపోర్టర్)**

పాండురంగాపురం యువత ఆధ్వర్యంలో గ్రామంలోని పలు సమస్యలపై సోమవారం వినతిపత్రాన్ని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అధికారికి సమర్పించారు.కేటీపీఎస్ ప్రభావిత ప్రాంతంలో ఉన్నప్పటికీ, తమ గ్రామాన్ని జాబితా నుండి తొలగించడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు,క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే గ్రామంలో సీసీ రోడ్లు లేకపోవడం,సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని పేర్కొన్నారు. తుమ్మలచెరువు రహదారి విస్తరణ, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన,ఉద్యోగ అవకాశాలపై కూడా వినతిపత్రంలో డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దాసరి రమేశ్,ఎర్రగడ్డ ప్రభాకర్,ఎం.వెంకటేశ్,వి.రాకేష్,ఎం.అబి,పి.నరేష్ రాజు,పి. రాంబాబు,సత్యం,ఎం.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



## 20 ఏళ్లుగా ఈత బరిగేలతో బతుకమ్మలు

**పిట్లం (సమయజ్యోతి రిపోర్టర్) సెప్టెంబర్ 22**

పిట్లం. కామారెడ్డి జిల్లా పిట్లం మండలానికి చెందిన అబ్దుల్ ఖదీర్ గత 20 సంవత్సరాలుగా ఈత బరిగెలతో బతుకమ్మలు తయారు చేస్తున్నారు పండుగకు నెలరోజులు ముందు అడవికి వెళ్లి ఈత బరిగెలు వాటిని శుభ్రం చేసి ప్రత్యేక పద్ధతిలో అల్లి అందమైన బతుకమ్మలుగా మారుస్తారు ఈ సాంప్రదాయం కలను ఆయన రెండు శతాబ్దాలుగా కొనసాగిస్తున్నారు ఆధునిక కాలంలో కూడా తన కలను బతికించుకుంటూ బతుకమ్మ పండుగకు కొత్త శోభను తీసుకొస్తున్నారు



# కేజీబీవీ వర్కర్ల అరెస్టులపై ఖండన

జూలూరుపాడు సెప్టెంబర్ 22 స్రమయజ్యోతి

కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ కార్మికులు చేపట్టిన "సెప్టెంబర్ 22 ఛలో ఎస్పీడి కార్యాలయం" కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడాన్ని టీయూసీఐ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు ఒక ప్రకటన విడుదల చేశారు.కనీస వేతనాలను రూ.26 వేలు చేయాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, కుక్, స్వీపర్, స్కావెంజర్, వాచ్ ఉమెన్ పోస్టులకు పదో తరగతి విద్యార్హత నిబంధన రద్దు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ కల్పించాలని, ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రధాన డిమాండ్లుగా పేర్కొన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిర్వహించాలనుకున్న కార్యక్రమాన్ని భగ్నం చేయడం విచారకరమని గోపాలరావు అన్నారు.అధికారంలోకి రాకముందు ఆక్యుపై ఇందిరా పార్కు ఆందోళనలో భాగస్వాములైన కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కార్మిక గొంతులు నొక్కడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఎస్పీడి కార్యాలయం వద్ద నిరసనకు అనుమతి ఇచ్చిన పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ఆదిలాబాద్, నిర్మల్, నారాయణపేట, పెద్దపల్లి, సూర్యాపేట, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాల నుండి వచ్చిన కేజీబీవీ వర్కర్లు, టీయూసీఐ రాష్ట్ర నాయకులు గంగన్న, జగన్, నరసింహ, కేజీబీవీ రాష్ట్ర నాయకులు రాజేశ్వరి, లీలమ్మ తదితరులను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిర్వహించే కార్యక్రమాలను అడ్డుకోవడం సరికాదని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గోపాలరావు కోరారు.




# పరిగి పురపాలక సంఘంలో హెల్త్ క్యాంపు....

పరిగి, సమయజ్యోతి ప్రతినిధి, సెప్టెంబర్, 22, 2025,

పరిగి పురపాలక సంఘ కార్యాలయంలో ఈరోజు హెల్త్ క్యాంపు నిర్వహించారు. స్థానిక ప్రజలకు ఆరోగ్య పరీక్షలు, వైద్య సలహాలు అందించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ క్యాంపులో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, మేనేజర్ నరేష్ కుమార్, సి.ఓ. భాగ్యలక్ష్మి, మెప్మా సిబ్బంది, పురపాలక సంఘ సిబ్బందితో పాటు హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.క్యాంపులో పలువురు లబ్ధిదారులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తామని అధికారులు తెలిపారు...




# పరిగి పురపాలక సంఘంలో బతుకమ్మ సంబరాలు....

పరిగి, సమయజ్యోతి ప్రతినిధి, సెప్టెంబర్, 22, 2025,

నవరాత్రులలో భాగంగా పరిగి పురపాలక సంఘం కార్యాలయంలో బతుకమ్మ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ పద్ధతిలో సిబ్బంది ఆడిపాడుతూ బతుకమ్మను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, మేనేజర్ నరేష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ దశరథం, మెప్మా సి.ఓ. భాగ్యలక్ష్మి, కార్యాలయ సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని మరింత వైభవోపేతంగా నిర్వహించినందుకు అధికారులు సిబ్బందిని అభినందించినారు.



# తనిఖీలు శూన్యం ఆర్ఎంపీల ఇష్టారాజ్యం

- మెడికల్ మాఫియాలో ఆర్ఎంపీలు
- అర్హత లేకున్నా వైద్యం
- రెఫరల్ పేర్లతో దోపిడీ
- ప్రైవేటు ఆస్పత్రులతో కుమ్మక్కు
- ప్రజల జేబులకు చిల్లు




జూలూరుపాడు సెప్టెంబర్ 22 స్రమయజ్యోతి

ఆర్ఎంపీ బోర్డుతో కొందరు ఇష్టారీతిన వైద్యం చేస్తున్నారు. ప్రాథమిక చికిత్స చేయాల్సిన వారు రోజుల తరబడి వచ్చీరాని వైద్యం చేస్తున్నారు. రోగి ప్రాణాలకే ప్రమాదం వచ్చేలా వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రంలో ఆర్ఎంపీలు విచ్చలవిడిగా వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అవగాహన లేక, ఆసుపత్రులకు వెళ్లలేని పరిస్థితుల్లో చాలా మంది ఆర్ఎంపీల వద్దే వైద్యం చేసుకుంటున్నారు. ఇదే అదునుగా భావించి కొందరు ఆర్ఎంపీలు డబ్బుల కోసం కక్కుర్తి పడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.
వీరు పేషెంట్లను హాస్పిటల్కు రెఫర్ చేస్తే 25 – 40% కమిషన్ తీసుకుంటున్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలున్నాయి. కేవలం ప్రథమ చికిత్స కే పరిమితం కావాల్సిన ఆర్ఎంపీలు డాక్టర్ల అవతారమెత్తి వచ్చి రాని వైద్యం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. చిన్న గాయమైతే కట్టు కట్టడం, జ్వరం వస్తే పారాసిటమాల్ టాబ్లెట్ ఇవ్వడం వరకే ఆర్ఎంపీలు పరిమితం కావాలి. కానీ స్టెత్ మెడలో వేసుకుని రోగులను పరీక్షిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో సర్జరీలూ చేస్తున్నారు.
ఆర్ఎంపీలు కేవలం ఫస్ట్ ఏయిడ్ మాత్రమే చేయాలనే నిబంధనలున్నాయి. రోగి సమస్య పెద్దదిగా ఉంటే అందుబాటులో ఉన్న పెద్ద హాస్పిటల్ కు రిఫర్ చేయాలి. కానీ రూల్స్ పక్కన పెట్టి ప్రిస్క్రిప్షన్ ప్యాడ్స్ ముందు పెట్టుకుని మందులు, ల్యాబ్ టెస్ట్, స్కానింగ్‌లో రాస్తున్నారు. అంతటితో ఆగకుండా వారి రూమ్స్‌లో బెడ్స్ వేసి క్యాన్‌ల పెట్టి ఫ్లూయిడ్స్ పెట్టడం, యాంటీ బయాటిక్ ఇంజెక్షన్లు డైరెక్టా ఇవ్వడం లాంటివి చేస్తున్నారు. రోగి పరిస్థితిని బట్టి ఫ్లూయిడ్స్ అవసరమా లేదా అని ఆలోచించి ఫ్లూయిడ్స్ పెట్టాలి.
రోగి కి యాంటీ బయాటిక్స్ ఇవ్వడానికి ఎంబీబీఎస్ డాక్టర్ లే ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తారు. కానీ ఆర్ఎంపీ లు మాత్రం అవేవీ ఆలోచించకుండా వారి దగ్గరకు వచ్చిన పేషంట్లకు ఇంజక్షన్లు ఫ్లూయిడ్స్ ఎక్కిస్తూ ఒక ఇంజక్షన్ కు రూ. 100, ఒక ఫ్లూయిడ్కు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారు. క్లినిక్ కు వచ్చిన పేషెంట్ కు రెండు రోజులు వీరే చికిత్స చేస్తున్నారు. అనంతరం తగ్గలేదు పెద్ద హాస్పిటల్ కు వెళ్లండి తెలిసిన హాస్పిటల్ ఉంది అంత నేనే చూసుకుంటా అని చెప్పి రోగులను మభ్య పెట్టి ప్రైవేట్ హాస్పిటల్‌కు రిఫర్ చేస్తున్నారు. అక్కడికి వెళ్లిన అనంతరం పేషెంట్ అడ్మిట్ అయ్యి డిశ్చార్జ్ అయ్యే వరకు అయిన హాస్పిటల్, ల్యాబ్ ,స్కానింగ్ బిల్లులో 25 – 40% చొప్పున డాక్టర్ వద్ద నుంచి దండుకుంటున్నారు. ఈ పద్ధతితో మంచిర్యాలలో చాలా మంది దందా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.ఆర్ఎంపీలతో కుమ్మక్కైన కొందరు డాక్టర్లు,హాస్పిటల్ యజమానులు ఆర్ఎంపీ లకు డబ్బు, టూర్ లు ఆశ చూపి వారి నుంచి పేషెంట్స్ ను తమ హాస్పిటల్‌కి తరలించుకునే ప్రయత్నం చేస్తున్నారు. డబ్బు సంపాదించాలన్న కోరికతో ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న కొందరు ఆర్ఎంపీలు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులతో చేతులు కలిపి వారి క్లినిక్‌కు పేషెంట్స్ రాగానే మాయమాటలతో మభ్యపెట్టి తెలిసిన డాక్టర్ ఉన్నారు ఫీజ్ విషయంలో నేను మాట్లాడుతాను అనే మాయ మాటలు చెప్పి వారిని ఆ ప్రైవేట్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేయిస్తున్నారు.
అక్కడ పేషెంట్ కట్టిన హాస్పిటల్ బిల్లులో 40 శాతం వరకు ఈ ఆర్ఎంపీ లే దండుకుంటున్నారు. ఖమ్మం, కొత్తగూడెం, కొన్ని హాస్పిటల్స్ యజమానులు అయితే రోగిని హాస్పిటల్ కు తీసుకొచ్చిన ఆర్ఎంపీకి రాచ మర్యాదలు చేస్తున్నారు. హాస్పిటల్‌లో ఏదో ఒక రూంలో కూర్చో పెట్టి మందు, తిండి పెట్టి మరి ఇంటికి సాగనంపుతున్నారు. ఇలా ఆర్ఎంపీల మాయ మాటలు నమ్మి హాస్పిటల్‌లో అడ్మిట్ అయి లక్షల్లో నష్ట పోయిన వారు చాలా మంది ఉన్నారు. ఆర్ఎంపీల వైద్యానికి ప్రాణాలు కోల్పోయిన వారూ ఉన్నారు.

## అంతా తెలిసి కూడా...

ఆర్ఎంపీల తతంగమంతా సంబంధిత అధికారులకు తెలుసు. ఏ మారుమూల పల్లెకు వెళ్లి ఆర్ఎంపీల వైద్యం తీరును పరిశీలించినా అంతా అర్థమవుతుంది. కానీ అధికారులకు పట్టించుకునే తీరిక లేకపోవడంతో ఆర్ఎంపీలు పట్టపగ్గాలు లేకుండా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## తెర వెనుక..

ఇంటికి పిలిస్తే వచ్చి వైద్యం చేసి వెళ్లే ఆర్ఎంపీ వెనుక పెద్ద మెడికల్ మాఫియా ఉందని చాలా మందికి తెలియదు. పట్టణాల్లో పోటీ పెరగడంతో ఆస్పత్రుల యాజమాన్యాలు ఆర్ఎంపీల మీద ఆధారపడుతున్నాయి. అవసరం ఉన్నా లేకపోయినా రోగులకు పరీక్షలు, చికిత్సలు, కొన్ని ఆస్పత్రుల్లో అయితే ఏకంగా అనవసరపు ఆపరేషన్లు కూడా చేస్తున్నారు. ఇంకో వైపు ఈ ఆస్పత్రి తమను పట్టించుకోకపోతే, అత్యవసర పరిస్థితి ఉన్న రోగిని కూడా ఆ ఆస్పత్రికి తరలించేందుకు ఆర్ఎంపీలు నిరాకరిస్తున్నారు. వాళ్లను కాదని ఆస్పత్రికి వెళ్లి వచ్చిన రోగులకు ఆ తర్వాత మళ్లీ ఏదైనా జబ్బు చేస్తే ఆర్ఎంపీలు వైద్యం చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. దీని వల్లే గ్రామాల్లో ఆర్ఎంపీల వైద్య వ్యవస్థ పకడ్బందీగా నడుస్తోందనే పరిశీలన ఉంది.

# తాండూర్‌లో బిజెపి ఆధ్వర్యంలో నమో మారథాన్ - 2కేయువ రన్.....

తాండూర్, సమయజ్యోతి ప్రతినిధి, సెప్టెంబర్, 21, 2025,

భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం "నమో మారథాన్ %-% 2కెయువ రన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తాండూర్ పట్టణంలోని విలియమ్ స్కూల్ చౌరస్తా నుండి ప్రారంభమైన ఈ రన్ ఖాజాపూర్ గడ్డ బీరప్ప దేవాలయం బైపాస్ వరకు కొనసాగింది. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్స్, యోగా టీమ్స్, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంఘాలు, కుల సంఘాలు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, ప్రింట్ %& ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.సేవా పక్షం (సెప్టెంబర్ 17%-%అక్టోబర్ 2)లో భాగంగా, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం మరియు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు.రన్ ముగింపు వద్ద పాల్గొన్నవారు సూర్యనమస్కారాలు, యోగా, శాంతి మంత్రం చేశారు. అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమం ముగించగా, హాజరైన వారందరికీ అల్పాహారం వడ్డించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యూ.రమేష్ కుమార్, పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం, బషీరాబాద్ అధ్యక్షుడు జగదీష్ ముదిరాజ్, నాయకులు కృష్ణ ముదిరాజ్, గాజుల శాంతికుమార్, మాజీ కౌన్సిలర్ సాహస శ్రీలత, నియోజకవర్గ కన్వీనర్ రజనీకాంత్, బొప్పి శ్రీహరి, సందీప్, శ్రీకాంత్ బండారి, దోమ కృష్ణ, చిదిరి ప్రకాష్, ప్రలాజ్ జాదవ్, మిట్టి శ్రీనివాస్, చందు, తాండ్ర నరేష్, కృష్ణ పటేల్, బబ్లు, సాయిలు, పూజారి పాండు, యోగా టీచర్ ప్రవీణ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శరణు, బసవరాజ్, సంగమేశ్వర్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు....








# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి

## తొలిరోజు బాలా త్రిపురసుందరిగా అమ్మవారు

## భారీగా తరలివచ్చిన భక్తులు

**విజయవాడ,సెప్టెంబర్22(సమయజ్యోతి):**

వియవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకులు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. కనకదుర్గమ్మ తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్వనమిచ్చారు. సనాతన ధర్మ సంప్రదాయంలో శక్తి ఆరాధనకు ప్రత్యేక స్థానం ఉంది. ఆ శక్తి రూపాల్లో అత్యంత పవిత్రం.. శ్రీ బాలా త్రిపురసుందరి దేవి. అమ్మవారు శ్రీ విద్యా ఉపాసనలో బాలరూపిణి తల్లి స్వరూపంగా, విశ్వాన్ని కాపాడే కరుణామయి శక్తిగా ఆరాధించబడుతున్నారు. బాలా త్రిపురసుందరి దేవి చిన్న వయసులోనూ సర్వజ్ఞత, సర్వశక్తులను కలిగి ఉన్న దివ్యరూపిణి. అమ్మవారి రూపం బాలిక వలె సుందరంగా ఉండటమే కాక, ఆ రూపంలో అంతులేని దైవ గాంభీర్యం నిక్షిప్తమై ఉంటుంది. త్రిపురసుందరి అనే పదమే మూడు లోకాలను తన సౌందర్యం, శక్తి, కరుణతో ఆకర్షించే తల్లిని సూచిస్తుంది. భక్తుల జీవితంలో సౌఖ్యం, ఐశ్వర్యం, జ్ఞానం ప్రసాదించడమే ఈ అమ్మవారి అవతారం లక్ష్యం. ప్రత్యేకంగా బాలరూపంలో దర్శనమివ్వడం ద్వారా నిర్దోషత్వం, పావిత్ర్యం, సులభ సాంద్రతను మానవాళికి బోధిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. బాలా త్రిపురసుందరి దేవిని ఆరాధించడం ద్వారా.. విద్యా, బుద్ధి, వాక్చాతుర్యం లభిస్తాయని.. జీవితంలో అడ్డంకులు తొలగిపోతాయని.. కుటుంబంలో సౌఖ్యం, శాంతి నెలకొంటుందని.. ఆధ్యాత్మిక సాధనలో ఉన్నవారికి సత్వర సాఫల్యం వస్తుందని భక్తుల విశ్వాసం.బాలా త్రిపురసుందరి రూపం మనకు ఒక శాశ్వత సందేశం ఇస్తుంది. శక్తి వయసుతో కాక, ఆత్మస్వరూపంతో నిర్ణయించబడుతుంది. చిన్నారి రూపంలోనూ మహా శక్తి దాగి ఉంటుందని తల్లి చూపిస్తుంది. ఇది మానవునికి వినయం, పావిత్ర్యం, శక్తి ఈ మూడు ఒకేసారి ఎలా కలిసివుండగలవో బోధిస్తుంది. భక్తుల హృదయాలను ఆకర్షిస్తూ, కరుణాస్వరూపిణిగా కాపాడే బాలా త్రిపురసుందరి దేవి ఆరాధన, నేటికీ విశేషంగా కొనసాగుతోంది. ఆమె అవతారం భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని అందించడమే కాక, నిత్యజీవితంలో సౌభాగ్యానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఇకపోతే అమ్మవారికి పూలతో అర్చన చేయడం ఆనవాయితీ. నవరాత్రి సమయంలో దుర్గాదేవికి ఎర్ర మందార పువ్వులను అర్పిస్తారు. ఎందుకంటే ఎరుపు రంగు ధైర్యం, బలం, శక్తిని సూచిస్తుంది. మందారాన్ని దుర్గాదేవికి ఇష్టమైన పువ్వుగా భావిస్తారు. ఇంకా, ఇది కోరికలను నెరవేరుస్తుందని, విజయం, శ్రేయస్సును తెస్తుందని నమ్ముతారు. ఎరుపు మందార పువ్వు దుర్గాదేవి ఉగ్ర శక్తిని సూచిస్తుంది. ఈ పువ్వును సమర్పించడం వల్ల అమ్మవారు తమకు శక్తిని ప్రసాదిస్తారని భక్తుల నమ్మకం. దుర్గాదేవికి మందార పువ్వును సమర్పించడం ద్వారా, భక్తుల కోరికలు నెరవేరుతాయి. వారు జీవితంలో విజయం పొందుతారు. మందార పువ్వును సమర్పించడం వల్ల కుటు-ంబంలో ఆనందం, శ్రేయస్సు, సంపద, అదృష్టం పెరుగుతాయి. ఈ పువ్వును సమర్పించడం వల్ల ప్రతికూలత తొలగిపోతుంది. ఇంట్లోకి సానుకూల శక్తి వస్తుంది. మందార పువ్వు ప్రేమ, ఆప్యాయతకు చిహ్నం, కాబట్టి దుర్గాదేవికి మందార పువ్వును సమర్పించడం ద్వారా, ఒక వ్యక్తి నిజమైన ప్రేమ, ఆనందాన్ని పొందుతాడు.అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు భారీగా చేరుకున్నారు... పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి సందడి

## -అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు-ఏయేడు 20లక్షల మంది వస్తారని అంచనా

## హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

**విజయవాడ,సెప్టెంబర్22(సమయజ్యోతి**



ఈ ఏడాది దుర్గమ్మ దర్శనానికి సుమారు 20 లక్షల మంది వస్తారని అంచనా వేసినట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం దసరా ఉత్సవాల తొలిరోజు కావడంతో విజయవాడ నగరంలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఎపి మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు, తదితరులు దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అనిత మీడియాతో మాట్లాడుతూ ... తెలుగు ప్రజలందరికీ ఆమె దసరా ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. అంగరంగ వైభవంగా అమ్మవారి దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయన్నారు. జనాల కోసం తగిన ఏర్పాట్లు- చేశామని, మొత్తం 36 విభాగాల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు- చేశారని, 4,500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు- చేసినట్లు- వివరించారు. గతేడాది దసరా నవరాత్రుల్లో 13 లక్షల మంది ప్రజలు దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ ఏడాది సుమారు 20 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నాం. వీఐపీలకు ప్రత్యేక స్లాట్ ఏర్పాటు- చేశాం.. ఆ సమయంలో వారు దర్శనం చేసుకుంటారు. వీఐపీ యాత్రికులు దర్శనానికి వచ్చినా.. సామాన్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు- చేశాం. వైద్య సిబ్బందిని కూడా అందుబాటు-లో ఉంచాం. స్త్రీ శక్తి పథకం వల్ల ఉచిత బస్సుల్లో చాలా మంది మహిళలు వస్తారని ఆశిస్తున్నాం. రాబోయే సంవత్సరాల్లోనూ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీయే ప్రభుత్వమే ఉండాలని అమ్మవారిని కోరుకున్నా. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శక్తిని, యుక్తిని, ధైర్యాన్ని ఇవ్వాలని వేడుకున్నా. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించానని అనిత తెలిపారు.


# పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణ

## -చోరీ జరిగిన మరుసటి రోజే ఛార్జీషీట్-అంతా అనుమానంగా ఉందన్నమంత్రి లోకేశ్

## -ప్రైవేట్ మెడికల్ కాళాశాలలపై పిపిపి విధానం

**అమరావతి,సెప్టెంబర్ 22(సమయజ్యోతి):**

పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణకు నియమిస్తామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పరకామణి చోరీ దొంగలను దేవుడు కూడా వదలలేదని.. అందుకనే బయటకు వచ్చిందన్నారు. సోమవారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. అసలు తిరుమల ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడటం ఏమిటీ.. అసలు నెయ్యిలో నెయ్యే లేదని తేల్చారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 29 ఏప్రిల్ 2023న రాత్రి 11 గంటలకు తిరుపతి పరకామణిలో చోరీ జరిగిం దని.. మరుసటి రోజు వెంటనే చార్జిషీట్ వేశారని.. అంటే వెంటనే చార్జిషీట్ సిద్ధం చేసుకున్నారని తెలిపారు. పైగా ఇంత పెద్ద నేరానికి 41 సీఆర్‌పీసీ నోటీస్ ఇచ్చారన్నారన్నారు. ఇప్పుడు దేవుడే బయటకు తీశారని అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేట్‌పరం చేయడం లేదని.. కేవలం పీపీపీ మోడ్‌లో వెళ్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. రోడ్లు కూడా అదే విధానంలో చేస్తున్నామని అన్నారు. పులివెందులలో జగన్ కనీసం కాలేజీ కట్టలేదన్నారు. దీనిపై అసెంబ్లీ, శాసన మండలిలో ప్రభుత్వ వైఖరి స్పష్టం చేస్తామని చెప్పారు. అమ్మ అన్నం పెట్టదు... అడుక్కు తిననివ్వదు అన్నట్టు- జగన్ వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. 1994లో చంద్రబాబు కాంగ్రెస్ వారి మాట వినుంటే స్టేట్‌లో ఇన్ని ఇంజనీరింగ్ కళాశాలలు వచ్చేవా అని ప్రశ్నించారు. అదే ప్రిజనరీ, విజనరీకి ఉన్న తేడా అని అన్నారు. విశాఖకు త్వరలో టీసీఎస్ వస్తుందని.. ఇప్పటికే టీసీఎస్‌లో రిక్రూట్‌మెంట్ ప్రారంభమైందని తెలిపారు. జీఎస్టీ కొత్త విధానం వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని.. దీని ద్వారా సొసైటీ-లోకి డబ్బు వస్తుందన్నారు. అలాగే ఆర్థిక పురోగతి ఉంటు-ందని... ఫలితంగా పన్ను చెల్లింపు కూడా ఉంటుందని వెల్లడించారు. మూడు నెలల్లో కాలేజీ ఫీజ్ రీయింబర్స్ మెంట్ మూడు బకాయిలు వెంటనే చెల్లిస్తామని ప్రకటించారు. జగన్ హయాంలోని మూడు నెలలు బకాయిలు ఏం చేయాలనేది త్వరలోనే నిర్ణయిస్తామని తెలిపారు. తమ హయాంలో ఉన్న మూడు నెలలు క్లియర్ చేసి ఆ తరువాత -టైమ్ షెడ్యూల్‌లో ఇచ్చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రతీ విద్యా సంవత్సరం ప్రారంభంలో డీఎస్సీ ఉంటుందని ప్రకటించారు. పరిశ్రమలకు అవగాహన ఒప్పందం చేసుకోవడం కాదని.. వెంటనే గ్రౌండ్ చేయడంపై దృష్టి పెట్టామన్నారు. పరిశ్రమలు తీసుకొచ్చేందుకు తాము మూడు సూత్రాలు చెబుతున్నామని చెప్పారు. చంద్రబాబు విజినరీ, సమర్థ నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌లను తాము విదేశాల్లో చెబుతున్నా మన్నారు. టీసీఎస్ కు మిలీ నియం బ్లాక్‌లో ఇచ్చామని... మిగతా కంపెనీల కూ తా వ ు ు అ లా నే ఇస్తున్నామని తెలిపారు.



# ఇంద్రకీలాద్రి శరన్నవరాత్రికి భారీగా ఏర్పాటు

## యాప్‌ను ఉపయోగించుకోవాలన్న ఇవో

**విజయవాడ,సెప్టెంబర్22(సమయజ్యోతి):**

విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో దసరా ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకూ జరిగే ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలతోపాటు- దేశ విదేశాల నుంచి కనీసం 18 లక్షల మంది భక్తులు రావొచ్చని అధికారుల అంచనా. 11 రోజుల్లో.. 11 రూపాల్లో అమ్మవారు దర్శనమిస్తారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది వేడుకల నిర్వహణలో సాంకేతికతను పెద్దఎత్తున వినియోగిస్తున్నట్లు ఆలయ ఈవో వి.కె.శీనానాయక్ తెలిపారు. 'దసరా-2025' యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని, భక్తులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూలా నక్షత్రం సందర్భంగా సెప్టెంబరు 29న సోమవారం సరస్వతీ దేవి రూపంలో దర్శనమిచ్చే దుర్గమ్మను ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం 3.30 నుంచి 4.30 గంటల మధ్యలో దర్శించుకుంటారు. అదేరోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అమ్మవారు సోమవారం బాలా త్రిపురసుందరీ దేవి రూపంలో దర్శనమిచ్చారు. మొదటి రోజు భక్తులను ఉదయం 9 నుంచి రాత్రి 11 గంటల వరకు దర్శనాలకు అనుమతించారు. రెండో రోజు నుంచి తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకోవచ్చు. భక్తుల కొంగుబంగారమైన విజయవాడ కనకదుర్గమ్మకు 12 రకాల మంగళసూత్రాలున్నాయి. వీటిని దసరా సహా ఇతర ఉత్సవాల సమయంలో అలంకరిస్తుంటారు. అమ్మవారి మూల విరాట్‌తోపాటు- కల్యాణమూర్తులకు వీటిని అలంకరించి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఉత్సవాల సమయంలో మాత్రమే వీటిని బయటకు తీసి.. మిగతా సమయాల్లో బ్యాంకు లాకరులో భద్రపరుస్తారు. తాజాగా దసరా వేళ దుర్గమ్మ 11 రోజుల్లో 11 రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఒక్కో అలంకారాన్ని బట్టి.. ఆభరణాలతో పాటు- ఈ మంగళసూత్రాలను ధరింపజేస్తారు.

# భద్రకాళి ఆలయంలో శరన్నవరాత్రి

**వరంగల్,సెప్టెంబర్22(సమయజ్యోతి):**

వరంగల్ భద్రకాళి అమ్మవారి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రులు గనంగా ప్రారంభం అయ్యాయి.తొలిరోజు బాలా త్రిపురసుందరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజలు చేసి దర్శనానికి అనుమతించారు. నవరాత్రులను పురస్కరించుకొని వరంగల్‌లోని శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. సోమవారం ఉదయం నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. భక్తుల రాకతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

## స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డులు రావాలి

## శాసనసభలో మంత్రి లోకేశ్ వెల్లడి

**అమరావతి,సెప్టెంబర్22(సమయజ్యోతి):**

ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరగాలని, ప్రజలు తమ పిల్లలను ప్రబు÷-తవ బడుల్లోనే చేర్చాలని కోరుకుంటున్నట్లు మంత్రి నారా లోకేశ్ అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు నిండి 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాలనేదే నా లక్ష్యం అని మంత్రి లోకేష్ అన్నారు. ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనం అంశంపై సోమవారం శాసనసభలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 'మన బడి-మన భవిష్యత్తు' కార్యక్రమం కింద విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల నియామకం, గదుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఉపాధ్యాయులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలనేది తమ లక్ష్యం అని చెప్పారు. పాఠశాల భవనాల నిర్మాణం కోసం దాతల సహకారం కోరుతున్నామన్నారు. భవనాలపై దాతల పేర్లు ఉండేలా చూస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావాలనేది తమ ఉద్దేశం అని అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు- నిండి 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాలనేదే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు వంద బడుల్లో అలాంటి పరిస్థితి ఉంది అని మంత్రి లోకేష్ వివరించారు.

# పేదలంటే జగన్‌కు ఎందుకో కక్ష

## అసెంబ్లీలో బిజెపి సభ్యుడు విష్ణుకుమార్ రాజు

**అమరావతి,సెప్టెంబర్22(సమయజ్యోతి):**

ప్రజావేదికను కూల్చిన వ్యక్తి ఇళ్లను కూడా కూల్చేస్తారని ఎవరూ ఊహించలేదని భాజపా శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు అన్నారు. శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. అందరికీ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. బలహీన వర్గాలంటే జగన్‌కు ఎందుకంత కక్షనో అర్థం కావట్లేదని పేర్కొన్నారు. ఇసుక పాలసీని తీసుకొచ్చి నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. కాంట్రాక్టర్లను కూడా వేధించి ఇబ్బందికి గురి చేసిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. విధ్వంసానికి మరోపేరు ఆయనే అని మండిపడ్డారు.మరోవైపు భాజపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 'థాంక్యూ మోదీ' నినాదంతో అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. 'థాంక్స్ మోదీ' స్టిక్కర్ టీ-షర్ట్స్ ధరించి సభకు వచ్చారు. జీఎస్టీ సంస్కరణలపై మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపారు. భాజపా నేతలతో కలిసి ఎమ్మెల్సీలు జకియా ఖానమ్, పోతుల సునీత జీఎస్టీ కండువాలతో హాజరయ్యారు.

# విజయవాడ ఉత్సవ్‌కు తొలగిన అడ్డంకి

## దేవాలయ భూముల వినియోగంపై పిటిషన్ డిస్మిస్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్22(సమయజ్యోతి):**

విజయవాడ ఉత్సవ్‌కు ఆటంకం తొలగింది. ఉత్సవ్ నిర్వహణకు ఆలయ భూములు వినియోగిస్తున్నారంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. వ్యవసాయ భూములైతే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత ఆలయ అధికారులు చూసుకుంటారని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. మూడో వ్యక్తికి అభ్యంతరాలు ఏంటని అసహనం వ్యక్తం చేసింది. ఆలయ భూములను కమర్షియల్‌గా వినియోగిస్తున్నారంటూ పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. వ్యవసాయ భూములను ఎగ్జిబిషన్ పేరుతో వాడటం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై ప్రభుత్వం తరఫు న్యాయవాది ఆదినారాయణ వాదనలు వినిపిస్తూ ఆ భూములను చాలా కాలం క్రితమే ప్రైవేటు- వ్యక్తి లీజుకు తీసుకున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ భూములతో పిటిషనర్‌కు నేరుగా ఏదైనా సంబంధం ఉందా? అని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఎవరికీ సమస్యలు లేవని.. కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాటైన సొసైటీ ఆ భూముల నిర్వహణ చూస్తోందని ఆదినారాయణ తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు 56 రోజులకు రూ.45లక్షలు దేవాదాయశాఖకు చెల్లించారని పేర్కొంది.

# రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న క్వింటన్ డికాక్




సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ క్వింటన్ డికాక్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డే రిటైర్మెంట్ వెనక్కితీసుకుంటున్నట్లు ప్రకటించాడు. 2023 వన్డే వరల్డ్?కప్ టోర్నీతో వన్డేలకు గుడ్? బై చెప్పాడు. ఆ తర్వాత ఏడాది అమెరికా, వెస్టిండీస్ సంయుక్త వేదికగా జరిగిన 2024 టీ20 వరల్డ్?కప్?లో ఆడాడు. ఈ టోర్నీ ఫైనల్? మ్యాచ్ తర్వాత సఫారీ జట్టు తరఫున డికాక్ మళ్లీ బరిలోకి దిగలేదు. ఇప్పుడు రిటైర్మెంట్ వెనక్కితీసుకోవడంతోనే వచ్చే నెలలో పాకిస్థాన్?తో జరగనున్న టీ20, వన్డే జట్టులో చోటు దక్కించుకున్నాడు.? అయితే టీ20 వరల్డ్?కప్ తర్వాత పొట్ట ఫార్మాట్?లో ఆడకపోయినా, రిటైర్మెంట్ మాత్రం ప్రకటించలేదు. ఇక టెస్టులకు 2021లోనే రిటైర్మెంట్ ప్రకటించాడు. అదే ఏడాది టెస్టుల్లో సౌతాఫ్రికాకు ప్రాతినిధ్యం వహించాడు. గతేడాది డికాక్?కు సెంట్రల్ కాంట్రాక్ట్? దక్కించుకోలేదు. ఇక తాజాగా రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న వెంటనే రెండు ఫార్మాట్లలో జట్టులో చోటు దక్కించుకున్నాడు. వరల్డ్?కప్? టోర్నమెంట్లకు ముందు డికాక్ తిరిగిరావడం సౌతాఫ్రికా జట్టుకు బూస్ట్ ఇస్తుందనే చెప్పుకోవాలి.అయితే వచ్చే ఏడాది టీ20 వరల్డ్?కప్, ఆపై సంవత్సరం వన్డే ప్రపంకకప్ టోర్నమెంట్ ఉన్న నేపథ్యంలో డికాక్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, సౌతాఫ్రికా వచ్చే నెల నమీబియా, పాకిస్థాన్ పర్యటనలకు వెళ్లాల్సి ఉంది. ఇందులో అక్టోబర్ 11న నమీబియాతో ఏకైక టీ20, ఆ తర్వాత పాక్? టూర్?లో రెండు టెస్టులు, మూడు టీ20, మూడు వన్డే మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. పాక్ పర్యటన అక్టోబర్ 12న ప్రారంభమై నవంబర్ 08న ముగుస్తుంది. కాగా, 2013లో అంతర్జాతీయ వన్డే క్రికెట్?లో అరంగేట్రం చేశాడు. మొత్తం 155 వన్డేల్లో 45.75 సగటుతో 6770 పరుగులు చేశాడు. ఇందులో 21 సెంటరీలు, 30 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక టీ20ల్లో 92 మ్యాచ్?లు ఆడాడు. ఇందులో 2584 పరుగులు, 54 టెస్టుల్లో 3300 రన్స్ చేశాడు. అయితే 2021లో డికాక్ ఆఖరి టెస్టు ఆడాడు. ఆ తర్వాత మళ్లీ టెస్టుల్లో చోటు దక్కించుకోలేదు. 2023 వన్డే వరల్డ్?కప్?లో డికాక్ పలు రికార్డులు ఖాతాలో వేసుకున్నాడు. వరల్డ్?కప్?లో హిస్టరీలో అత్యధిక సెంచరీలు బాదిన దక్షిణాఫ్రికా క్రికెటర్ల జాబితాలో రెండో స్థానం సాధించాడు. దిగ్గజ బ్యాటర్ ఏబీ డివిలియర్స్(4) తర్వాత హాషీం ఆమ్లా (2), ఫాఫ్ డుప్లెసిస్ (2), హర్షల్ గిబ్స్ (2)తో సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నాడు.

## ఐసీసీకి తలనొప్పిలా మారిన పాకిస్తాన్..

ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన సూపర్ 4 మ్యాచ్ కేవలం ఆటపరంగానే కాకుండా, పలు వివాదాలకు కూడా కేంద్రబిందువుగా నిలిచింది. భారత్‌తో జరిగిన హ్యాండ్‌షేక్ వివాదం తర్వాత, మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలన్న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు డిమాండ్‌ను ఐసీసీ రెండుసార్లు తిరస్కరించడంతో, క్రికెట్ సంస్థ మళ్లీ ప్రపంచ సంస్థ తలుపులు తట్టింది. ఆదివారం దుబాయ్‌లో భారత్‌తో జరిగిన ఆసియా కప్ సూపర్ ఫోర్ మ్యాచ్‌లో ఫఖర్ జమాన్‌కు సంబంధించిన క్యాచ్-బ్యాక్ వివాదంపై పాకిస్తాన్ జట్టు యాజమాన్యం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కి టెలివిజన్ అంపైర్‌పై ఫిర్యాదు చేసినట్లు ఒక నివేదిక తెలిపింది. రీప్లే క్లీన్ క్యాచ్‌కు స్పష్టమైన ఆధారాలు అందించకపోవడంతో శ్రీలంక అంపైర్ రుచిర పల్లియగురుగే జమాన్‌ను అవుట్ చేశాడు. అతను దానిని క్లీన్ క్యాచ్‌గా తీర్పు ఇచ్చాడు. ఆన్-ఫీల్డ్ అంపైర్ గాజీ సోహెల్ వేలు ఎత్తలేదు. నిర్ణయాన్ని టీవీ అంపైర్‌కు సూచించాడు. అతను దానిని క్లీన్ క్యాచ్‌గా తీర్పు ఇచ్చాడు. ఒక కోణంలో చూస్తే, బంతి బౌన్స్ అయి సామ్సన్ గ్లోవ్‌లో పడినట్లు అనిపించింది. కానీ అంపైర్ వికెట్ కీపర్ వేళ్లు బంతి కింద ఉన్నాయని తీర్పు ఇచ్చాడు. జమాన్ కొద్దిసేపు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసి తన అసంతృప్తిని వ్యక్తం చేసి బయటకు వెళ్లిపోయాడు. ఈ క్రమంలో "పాకిస్తాన్ జట్టు మేనేజర్ నవీద్ చీమా మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ వద్దకు ఫిర్యాదు చేయడానికి వెళ్ళాడు. కానీ, అది అతని పరిధిలోకి రాలేదని తెలుస్తోంది. భారత్, పాక్ తొలి మ్యాచ్ నుంచి వివాదాలు నెలకొన్నాయి. ఈ వివాదం మ్యాచ్ ముగిసిన తర్వాత భారత ఆటగాళ్లు పాక్ ఆటగాళ్లతో కరచాలనం చేయడానికి నిరాకరించడంతో మొదలైంది. ఇది ఒక క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) భావించింది. దీనికి తోడు, పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలోనే భారత ఆటగాళ్లు ఇలా వ్యవహరించారని పలు వార్తా సంస్థలు తెలిపాయి. ఈ పరిణామాన్ని తీవ్రంగా పరిగణించిన పీసీబీ, మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ కరచాలనం జరిగేలా చూడటంలో విఫలమయ్యారని ఆరోపించింది. దీంతో, అతడిని టోర్నీ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఐసీసీకి ఫిర్యాదు చేసింది. అయితే, ఐసీసీ పాకిస్థాన్ చేసిన ఈ ఫిర్యాదును కొట్టిపారేసింది. మ్యాచ్ రిఫరీని తొలగించాలన్న పీసీబీ డిమాండ్‌ను తిరస్కరించింది. అంతేకాకుండా, పీసీబీ వ్యవహార శైలిపై ఐసీసీ సీరియస్ అయింది. మ్యాచ్ తర్వాత పీసీబీ చేసిన పలు నిబంధనల ఉల్లంఘనలపై ఐసీసీ హెచ్చరికలు జారీ చేసింది. తమ నిర్ణయాన్ని మార్చుకోకపోతే భారీ జరిమానాలు విధించాల్సి వస్తుందని కూడా ఐసీసీ పీసీబీకి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఐసీసీ నుంచి అనుకూల స్పందన రాకపోవడంతో, పీసీబీ టోర్నీని బహిష్కరిస్తామని బెదిరించింది. యూఏఈతో జరగాల్సిన మ్యాచ్‌కు ముందు పాక్ జట్టు హోటల్ గదుల్లోనే ఉండి, మైదానానికి వెళ్లడానికి నిరాకరించింది. అయితే, టోర్నీని బహిష్కరిస్తే దాదాపు రూ. 140 కోట్లు (16 మిలియన్ల అమెరికా డాలర్లు) నష్టపోవాల్సి వస్తుందని గ్రహించిన పీసీబీ, తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. చివరికి ఆ మ్యాచ్‌ను ఒక గంట ఆలస్యంగా ఆడింది.

ఈ మ్యాచ్‌లో ఆటగాళ్ల మధ్య కూడా వాగ్వాదాలు, వివాదాస్పద సంజ్ఞలు చోటు చేసుకున్నాయి. పాక్ బౌలర్ హారీస్ రౌఫ్ భారత అభిమానుల వైపు "6-0" సంజ్ఞ చేయడం తీవ్ర దుమారాన్ని రేపింది. ఈ సంజ్ఞ పాకిస్థాన్ సైనిక దళం భారత ఫైటర్ జెట్‌లను కూల్చివేసినట్లు చేసిన అవాస్తవ ప్రకటనను సూచిస్తుంది. అటు, పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ తన అర్ధ శతకాన్ని బ్యాట్‌ను గన్‌లా ఎత్తి చూపడం ద్వారా జరుపుకున్నాడు. ఈ చర్యలు క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని భారత అభిమానులు తీవ్రంగా విమర్శించారు.మొత్తంగా, ఆసియా కప్ 2025లో భారత్-పాక్ మ్యాచ్ కేవలం క్రికెట్ ఆటకే పరిమితం కాకుండా, రాజకీయాలు, వివాదాలతో కలగలిసిపోయింది. మైదానంలో ఆట కంటే కూడా వివాదాలే ఎక్కువగా చర్చకు దారితీశాయి.




## అభిషేక్ శర్మ రికార్డుల మోత..

భారత ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్లో వీర విహారం చేశాడు. ఆదివారం రాత్రి పాక్‌తో జరిగిన మ్యాచులో అభిషేక్ 39 బంతుల్లో 74 పరుగులు చేసి హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. ఈ ఇన్నింగ్స్ లో తొలి బంతికే సిక్స్ కొట్టి ఔరా అనిపించాడు. అంతర్జాతీయ టీ20ల్లో తొలి బంతికి రెండు మ్యాచ్‌లలో సిక్స్‌లు బాదిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు.అభిషేక్ నిన్నటి మ్యాచులో 6 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు. ఈ భారత బ్యాట్స్‌మన్ కేవలం 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. దీంతో పాకిస్తాన్ మీద అత్యంత వేగంగా అర్ధ సెంచరీ సాధించిన భారత బ్యాటర్‌గా ఘనత సాధించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌కుగానూ అభిషేక్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ఎంపికయ్యాడు. పాకిస్తాన్తో జరిగిన మ్యాచ్లో తన గురువు యువరాజ్ రికార్డును కూడా అభిషేక్ శర్మ బద్దలు కొట్టాడు. భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ ఎల్లప్పుడూ హై-వోల్టేజ్ పోరు తప్పదు. ఈ మ్యాచ్లో ఆటగాళ్లు భారీ పరుగుల కోసం ప్రయత్నిస్తారు. అదే సమయంలో భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్లో అత్యంత వేగంగా అర్ధ శతకాలు బాదిన ఆటగాళ్లలో 2 దేశాల బ్యాటర్లు ఉన్నారు. ఈ జాబితాలో మహ్మద్ హఫీజ్ నెంబర్ వన్ గా ఉన్నాడు.భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్లో అత్యంత వేగంగా అర్ధ శతకం సాధించిన రికార్డు పాకిస్తాన్ బ్యాటర్ మహమ్మద్ హఫీజ్ పేరిట ఉంది. హఫీజ్ 2012లో అహ్మదాబాద్ వేదికగా 23 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు.భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అభిషేక్ పాకిస్తాన్తో నిన్న జరిగిన మ్యాచ్లో దాదాపు 190 స్ట్రైక్ రేట్‌తో 74 పరుగులు చేశాడు. అభిషేక్ కేవలం 24 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు.భారత ఆల్ రౌండర్ బ్యాటర్ యువరాజ్ సింగ్ ఈ జాబితాలో మూడో స్థానంలో నిలిచాడు. యువరాజ్ 2012లో అహ్మదాబాద్ వేదికగా పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 29 బంతుల్లో అర్ధ శతకం చేశాడు.




## బ్యాటర్లే బౌలర్‌లను స్లెడ్జ్ చేస్తున్నారు

**భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్**

ఆసియా కప్ 2025లో భాగంగా భారత జట్టు పాకిస్తాన్‌ను వరుసగా రెండో సారి ఓడించింది. సూపర్-4 మ్యాచ్ లో భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు ముఖ్యంగా అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ పాకిస్తానీ బౌలర్లను స్లెడ్జ్ చేయడంతో వాతావరణం ఉద్రిక్తంగా మారింది. క్రికెట్లో బౌలర్ బ్యాటర్‌ను రెచ్చగొట్టడం సాధారణం. కానీ ఈ సారి బ్యాటర్లు దీటుగా బదులిచ్చారు. ఇది అందరినీ ఆశ్చర్యపరిచింది. పాకిస్తాన్ జట్టు ముందుగా బ్యాటింగ్ చేసి 171 పరుగులు చేసింది. ఇది మంచి స్కోరే అయినప్పటికీ భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ మొదటి బంతి నుంచే పాకిస్తానీ బౌలర్లపై దాడి చేయడం మొదలుపెట్టారు.ఇన్నింగ్స్ మొదటి బంతిని సిక్సర్ కొట్టిన తర్వాత అభిషేక్ శర్మ పాక్ పేసర్ షాహీన్ అఫ్రిదిని స్లెడ్జ్ చేశాడు. దీనికి ప్రతీకారంగా, తర్వాతి ఓవర్లో గిల్ రెండు ఫోర్లు కొట్టి, షాహీన్ వైపు చూస్తూ ఏదో అన్నాడు.ఐదో ఓవర్లో హారిస్ రౌఫ్ బౌలింగ్ చేస్తున్నప్పుడు.. మొదట అతను అభిషేక్‌ను రెచ్చగొట్టడానికి ప్రయత్నించాడు. అయితే గిల్ ఆ ఓవర్ చివరి బంతికి ఫోర్ కొట్టిన తర్వాత రౌఫ్‌ను స్లెడ్జ్ చేశాడు. ఆ తర్వాత నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న అభిషేక్ కూడా రౌఫ్‌తో వాగ్వాదానికి దిగాడు. అంపైర్ మధ్యలో వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చాడు.ఈ ఘర్షణల సమయంలో కామెంటరీ చేస్తున్న భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కూడా ఆశ్చర్యపోయాడు. "బహుశా ఇది మొదటిసారి అనిపిస్తుంది. బ్యాటర్లే బౌలర్‌లను స్లెడ్జ్ చేస్తున్నారు" అని ఆయన తన కామెంటరీలో పేర్కొన్నాడు. సాధారణంగా, బౌలర్లు బ్యాటర్ల ఏకాగ్రతను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తారు, కానీ ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఆటగాళ్ల అహంకారానికి భారత బ్యాటర్లు తమ బ్యాట్‌తోనే కాకుండా, మాటలతో కూడా సమాధానం ఇచ్చారు. ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు పాకిస్తానీ బౌలర్లకు బౌండరీ లైన్ వైపు వేలు చూపిస్తూ వెక్కిరించడం కూడా కనిపించింది. ఈ సంఘటనలు మైదానంలో క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నప్పటికీ, పాకిస్తాన్ ఆటగాళ్లు ముందుగా చేసిన నాటకాలకు ఇవి ఒక ప్రతీకారంగా నిలిచాయి. గ్రూప్ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు పాకిస్తాన్‌తో చేతులు కలపకపోవడంతో ఈ మ్యాచ్‌ను పాకిస్తాన్ ప్రతీకార మ్యాచ్‌గా భావించింది, కానీ వారికి మరో ఓటమి తప్పలేదు.



# పాకిస్థాన్ జట్టుపై షోయబ్ అక్తర్ విమర్శలు



టీమిండియా చేతిలో మరోసారి ఓడిన పాకిస్థాన్ జట్టుపై ఆ టీమ్ మాజీ పేసర్, రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్ విమర్శలు గుప్పించాడు. అసలు టీమ్‌మేనేజ్‌మెంట్ ఏం ఆలోచిస్తుందో తనకు అర్థం కావడం లేదని, పదే పదే తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డాడు. బ్యాటింగ్, బౌలింగ్ ఏది సరిగ్గా లేదని విమర్శించాడు. తమ కెప్టెన్ సల్మాన్ అలీ అఘానే పెద్ద బొకడా గాడని, అతని వల్ల జట్టుకు నష్టం తప్పా ఒరిగేదేం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా ఆదివారం జరిగిన సూపర్-4 పోరులో అద్భుత ప్రదర్శన కనబర్చిన భారత్ 6 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ కాస్త పోటీ ఇచ్చినా.. భారత్ జోరుకు కళ్లెం వేయలేకపోయింది. అభిషేక్ శర్మ విధ్వంసకర హాఫ్ సెంచరీతో పాకిస్థాన్‌కు ఓటమి తప్పలేదు. ఈ మ్యాచ్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అక్తర్.. పాకిస్థాన్ టీమ్ మేనేజ్‌మెంట్‌తో పాటు ఆటగాళ్లపై ఘాటైన విమర్శలు చేశాడు.'పాకిస్థాన్ టీమ్ మేనేజ్‌మెంట్ ఏం ఆలోచిస్తుందో నాకు అస్సలు అర్థం కావడం లేదు. పదే పదే తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. మిడిలార్డర్ సరిగ్గా ప్లాన్ చేయలేదు. పవర్‌ప్లేను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం లేదు. బౌలర్లను కూడా తెలివిగా ఉపయోగించడం లేదు. ఆటగాళ్ల మధ్య సరైన సమన్వయం లేదు. బౌలింగ్ లైన్స్, లెంగ్త్‌లు చాలా పేలవంగా ఉన్నాయి. ఒక చెత్త బౌన్సర్‌తో బౌలింగ్ ప్రారంభించి మూల్యం చెల్లించుకున్నారు. ఆ తర్వాత పరిస్థితులు మరింత దిగజారిపోయాయి. సల్మాన్ అలీ అఘా ఏం కెప్టెన్సీ చేస్తున్నాడో అతనికే తెలియాలి. అతనే జట్టులో బలహీనమైన వ్యక్తి. అతను ఆడుతున్న స్థానానికి అసలు అర్హుడేనా.? జట్టులో అతను ఏం చేస్తున్నాడు..? అతని మంచి వ్యక్తి కావచ్చు. కానీ ఏం లాభం..? జట్టు కోసం ఏంచేస్తున్నాడు..? తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యాలా రాణిస్తున్నాడా? కెప్టెన్‌గా అతను తీసుకునే నిర్ణయాలు జట్టును మరింత కష్టాల్లోకి నెట్టుతున్నాయి.'అని అక్తర్ విమర్శించాడు. భారత బ్యాటర్ల విధ్వంసంతో కెప్టెన్‌గా సల్మాన్ అలీ అఘా తడబడ్డాడు. పదే పదే బౌలర్లను మార్చాడు. అంతేకాకుండా లీగ్ దశలో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అప్పుడు కూడా అక్తర్ సల్మాన్ అలీ అఘాపై విమర్శలు గుప్పించాడు. 'మా ఐన్‌స్టీన్ బౌలింగ్ ఎంచుకోకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు.'అని సెటైర్లు పేల్చాడు.



# పవన్ ఓజి ట్రైలర్ విడుదల

## కత్తితో కనిపించిన పవన్

పవన్ కల్యాణ్ అభిమానులతోపాటు- తెలుగు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూసిన 'ఓజీ' -ట్రైలర్ వచ్చేసింది. ఆదివారం ఉదయమే రిలీజ్ చేస్తామని ఊరించిన చిత్ర బృందం.. తాజాగా విడుదల చేసింది. పవన్ కల్యాణ్ ÷-టసైలిష్ లుక్స్, తమన్ నేపథ్య సంగీతం ట్రైలర్‌లో హైలైట్‌గా ఉన్నాయి. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో పవన్ గ్యాంగ్‌స్టర్ ఓజాస్ గంభీరగా నటించిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్ పాత్ర పోషించారు. ప్రియాంక మోహన్ హీరోయిన్. ఈ సినిమా ఈ నెల 25న బాక్సాఫీసు ముందుకు రానుంది. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ఓజి ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. వర్షం కురిసినా అభిమానుల తాకిడి ఏమాత్రం తగ్గలేదు. వేలాది మందితో స్టేడియాం కిక్కిరిసిపోయింది. పవన్ కల్యాణ్ స్టేజీపైకి కత్తిని చేతిలో పట్టుకుని మెగా స్టైల్లో వేదికపైకి ఎంట్రీ- ఇవ్వడం అభిమానులకి మాంచి కిక్ ఇచ్చింది. పవనన్నా ఎలివేషన్ ఓ రేంజ్‌లో ఉందని కామెంట్ చేస్తున్నారు.. ఈ ఎంట్రీకి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జనసైనికులు మాత్రం చాలా రోజుల తర్వాత పవన్ కళ్యాణ్‌ని మళ్లీ సినిమాటిక్ లుక్‌లో చూశామని, అదిరిపోయిందంతే అని కామెంట్ చేస్తున్నారు. ఇక ఈ వేడుకలో పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్స్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. సుజీత్ నాకు పెద్ద అభిమాని. కథను ముక్కలు ముక్కలుగా చెప్పినా, డైరెక్షన్‌లో మాత్రం అదరగొట్టాడు. థమన్ ఈ సినిమాకు ఇంకో హీరో లాంటివాడు. ఈ సినిమాలో నేను బాగా ఇన్వాల్వ్ అయ్యాను... డిప్యూటీ- సీఎం అన్న విషయమే మర్చిపోయాను, అని మాట్లాడి అభిమానులను ఆకట్టుకున్నారు పవన్ కళ్యాణ్.ఖుషి సినిమా తరువాత నా ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఒక సినిమా కోసం ఎదురుచూస్తున్నారని తెలిసింది. ఇప్పుడు అదే సినిమా ఓజి అని చెప్పారు. ఇక సుజిత్ టీమ్ చాలా బాగుంది. ఇలాంటి టీమ్ నా మొదట్నుంచి ఉంటే నేను రాజకీయాల్లోకి వచ్చేవాడినే కాదు,' అంటూ పవన్ స్పెషల్‌గా సుజీత్ టీ-మ్‌ను పొగడ్తలతో ముంచెత్తారు.

# తెలుగు రాకపోయినా పరదా ఆకట్టుకుంది



నటి దర్శన రాజేంద్రన్ తన ఎంపికలతో ఎప్పుడూ ప్రత్యేకతను చూపిస్తూ ముందుకు సాగుతోంది. భాష అడ్డంకి కాదని, మంచి కథ ఉంటే ఎక్కడైనా నటిస్తానని ఆమె స్పష్టం చేసింది. ఇటీ-వల అనుపమ పరమేశ్వరన్‌తో కలిసి నటించిన 'పరదా' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన దర్శన, ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఆమె మాట్లాడుతూ.. నాకు తెలుగు అస్సలు రాకపోయినా, పరదా స్క్రిప్ట్ నన్ను ఆకట్టుకుంది. అందుకే ఈ సినిమాలో నటించాను. భాషను తర్వాత నేర్చుకున్నా. మంచి కం-టె-ంట్ ఉన్న కథ వస్తే భాషతో సంబంధం లేదు. మొదట్లో ఒక భాష రాకపోతే అందులో నటించడం కష్టం అనుకున్నా. కానీ ఇప్పుడు అనిపిస్తోంది మంచి స్క్రిప్ట్ ఉంటే ఏ భాషలోనైనా చేస్తా అని తెలిపింది. అలాగే పాత్రల ఎంపిక పై తన అభిప్రాయం వెల్లడిస్తూ.. ఒకే రకమైన పాత్రలను పదే పదే చేయడం నాకు ఇష్టం లేదు. ఆలా చేస్తే నా నటనలో వైవిధ్యం ఉండదు. స్క్రిప్ట్ విన్నప్పుడు అది నాకు సుపరిచితంగా అనిపిస్తే అటు-వంటి పాత్రలను తప్పించుకుంటాను. కానీ కొత్తదనం ఉన్న ప్రత్యేకమైన పాత్రలు వస్తే మాత్రం వాటికి ఎప్పుడూ నో చెప్పలేనని చెప్పుకొచ్చింది. దర్శన వ్యాఖ్యలు ఆమెకు ఉన్న కథ పట్ల ఉన్న ఆసక్తి, భిన్న తను వెతుక్కునే తపనను చూపుతున్నాయి. దీంతో భవిష్యత్తులో ఆమె మరిన్ని విభిన్న భాషల్లో, విభిన్న పాత్రల్లో కనిపించే అవకాశం ఉందని చెప్పవచ్చు.



# ప్రశాంత్ వర్మ అధీర నుంచి పోస్టర్

తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఓ సినిమా వస్తుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా పీవీసీయూలో రానున్న 'అధీర'పై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. ఇందులో ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు- తెలిపారు. ప్రపంచాన్ని చీకటి కమ్మేసినప్పుడు.. వెలుగు రూపంలో ఆశాకిరణం పుట్టుకొస్తుంది' అంటూ 'అధీర' నుంచి ఆసక్తికర పోస్టర్‌ను పంచుకున్నారు. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఈ సూపర్ హీరో ఫిల్మ్ రానున్నట్లు తెలిపారు. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు- వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు.

# మీ ప్రేమాభిమానాలే ఇంతవాడిని చేశాయి

తన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై నేటికి 47 ఏళ్లు అయిన సందర్భంగా అగ్ర కథానాయకుడు చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఆ చిత్రాన్ని గుర్తుచేసుకుంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. నటుడిగా తనకు ఈ చిత్రం ప్రాణం పోసిందన్నారు. 22 సెప్టెంబర్ 1978.. కొణిదెల శివశంకర వరప్రసాద్ అనే నేను 'ప్రాణం ఖరీదు' చిత్రంతో మీకు పరిచయమయ్యాను. ఈ సినిమా విడుదలై నేటికి 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ సినిమా ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా, ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు ఎప్పుడూ కృతజ్ఞుడినై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే.. అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమే. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవ మర్యాదలు నావి కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. చిరంజీవి కథానాయకుడిగా నటించిన త చిత్రం 'పునాది రాళ్లు'. అయితే, ఆ తర్వాత నటించిన 'ప్రాణం ఖరీదు' వ


47 ఏళ్ల చిత్ర ప్రయాణంపై చిర్ ఎమోషన్



# దుల్కర్ నా బెస్ట్ ఫ్రెండ్

## ...లోక హీరోయిన్ కళ్యాణి

...లీ బ్యూటీ అయినప్పటికి కల్యాణి ప్రియదర్శన్ తెలుగు ప్రేక్షకులకు కూడా ...చయం. హలో, చిత్రలహరి, రణరంగం సినిమాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ భామ, తాజాగా విడుదలైన 'కొత్త లోక'లో ...ర్ ఉమెన్ పాత్రతో అలరించింది. ఇంతవరకు ప్రధానంగా సరదా పాత్రలు ...న ఆమె, ఈ సినిమాలో తొలిసారి యాక్షన్ సీన్లలో కనిపించడం ప్రత్యేకం. అయితే ఇటీ-వల ఇంటర్వ్యూలో కల్యాణి తన కెరీర్‌తో పాటు- వ్యక్తిగత ...వితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంది. మా స్వస్థలం కేరళ అయినప్పటికీ నేను చెన్నై లో పుట్టి పెరిగాను. అమ్మానాన్న ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే షూటింగ్ సెట్స్ వాతావరణం నాకు పరిచయం. అక్కడి నుంచే సినిమాలపై ఆసక్తి పెరిగింది. 2017లో 'హలో' ద్వారా టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగు పెట్టాను. అప్పటి వరకు ఎక్కువగా లైట్ హార్టెడ్ రోల్స్ మాత్రమే చేసాను. కానీ 'కొత్త లోక' కోసం నేను ఆరు నెలలు స్పెషల్ ట్రైనింగ్ తీసుకుని యాక్షన్ సీక్వెన్స్ చేశాను. ఇది నాకు కొత్త అనుభవం అని చెప్పింది. అలాగే తన స్నేహితుడు దుల్కర్ సల్మాన్ గురించి మాట్లాడుతూ.. సినీ ఇండస్ట్రీలో నాకు దుల్కర్ బెస్ట్ ఫ్రెండ్. నాకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఎదురైనా, లేదా ఏదైనా సలహా కావాలన్నా మొదటి ఫోన్ దుల్కర్‌కే చేస్తాను. ఆయన నాకు చాలా సపోర్ట్‌గా ఉంటారని చెప్పి తన బంధాన్ని బయటపెట్టింది. కల్యాణి ప్రస్తుతం మలయాళం, తెలుగు సినిమాల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటూ, విభిన్న పాత్రల ద్వారా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకోవాలని ప్రయత్నిస్తోంది.




# కాంతారా చాప్టర్ 1 ట్రైలర్ విడుదల

2022లో రికార్డు సృష్టించిన 'కాంతర'.. మరోసారి దాన్ని రిపీట్ చేసేందుకు సిద్ధమైంది. దీనికి ప్రీక్వెల్‌గా 'కాంతార చాప్టర్ 1' తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో ముస్తాబవుతోన్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. రిషబ్ తన నటనతో ఆకట్టుకుంటున్నారు. రుక్మిణి వసంత్ మహారాణి పాత్రలో కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. శాండల్‌వుడ్ మల్టీ టాలెంటెడ్ సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు రిషబ్ శెట్టి. కాంతార సినిమాతో ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన రిషబ్ శెట్టి ప్రస్తుతం స్వీయ దర్శకత్వంలో కాంతార చాప్టర్ 1లో నటిస్తున్నాడు. ఈ మూవీ అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది రిషబ్ శెట్టి టీం.

# వెంకీ, త్రివిక్రమం కాంబోలో మూవీ

## అక్టోబర్లోఓ రెగ్యులర్ షూటింగ్‌కు ప్లాన్



వెంకటేశ్, త్రివిక్రమ్ శ్రీనివాస్.. టాలీవుడ్‌లో ఈ కాంబినేషన్‌కు ఉన్న క్రేజే వేరు. త్రివిక్రమ్ శ్రీనివాస్ డైలాగ్స్ అందించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలు ఆల్‌టైమ్ ఎవర్‌గ్రీన్ సూపర్ హిట్ సినిమాల జాబితాలో ఉంటాయి. ఇక ఈ ఇద్దరూ కలిసి కొత్త సినిమాకు ఫుల్ -టైం పనిచేయబోతున్నారని తెలిసిందే. వెంకీ 77 వర్కింగ్ -టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రాండ్‌గా లాంచ్ అయింది. కాగా ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా..? అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం అదిరిపోయే న్యూస్ ఒకటి తెరపైకి వచ్చింది. తాజా కథనాల ప్రకారం వెంకీ 77 అక్టోబర్ మొదటి వారంలో సెట్స్‌పైకి వెళ్లనుంది. హైదరాబాద్‌లో ఫస్ట్ షెడ్యూల్ కొనసాగనుందట. అంతేకాదు కేజీఎఫ్ ఫేం శ్రీనిధి శెట్టిని హీరోయిన్‌గా ఫైనల్ చేయనున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో వార్తలు వస్తున్నా..ఎంతవరకు నిజం అనేది తెలియాల్సి ఉంది.

PUBLI... KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685